భారతదేశ స్థితిగతులు

వివిధదేశముల స్థితిగతి లెక్కలు

(STATISTICS)

ప్రబోధము

మనదేశ దుఃస్థితిని, ఇతర దేశముల యౌన్నత్యముతో పోల్చి చూచినగాని స్వారాజ్యావశ్యకత స్పష్టపడనేరదు. ప్రజాసేవకులకు ప్రజాప్రతినిధులకు, ప్రచారకులకు, ఉపన్యాసకులకు, విద్యార్థులకు, అధ్యాపకులకు, నత్యంతోపయోగములగు ప్రపంచస్థితిగతుల లెక్కలు తెనుగునలేని కొఱతను సోదరుడు శివరావుగారు తీర్చినారు. చదువుకొన్నవారందరు, ఎల్లప్పుడును చేత నుంచుకొనవలసిన గ్రంథ మిది. ఇందలి విషయములను ప్రజలలో బాగుగా వ్యాపింపజేయుట దేశభక్తుల పరమధర్మము.

—బాపినీడు.

దిగవల్లి వేంకటశివరావు,
బెజవాడ.

సర్వస్వామ్య సంకలితము] 1939 [వెల 0—4—0.

విషయానుక్రమణిక.

పరిచ్ఛేదము.	పుటలు.
పీఠిక	1- 3
దశాంశ భిన్నగణితము	3
ప్రబోధము	4
I అర్థసంపద, జనులస్థితిగతులు.	1-12
వివిధదేశములవి స్థిరము, జనసంఖ్య, జనులదామాషా ఆదాయము, జాతీయసంపద; విద్యాజ్ఞానము; జనన మరణములు, ఆయుర్దాయము; ఆర్థికజీవనము, వృత్తులు.	
II వ్యవసాయము, రైతుల స్థితిగతులు.	12-22
భూసారము, పంటలు, రైతుల పొలములు, పశు సంపద, ప్రపంచ ఉత్పత్తులు; రైతుల ఋణభారము; మన సాగుభూమి, పంటభూమి.	
III వాణిజ్య పరిశ్రమలు.	23-40
మన ఎగుమతి దిగుమతులు, వ్యాపారము; కెనడా వాణిజ్యము; మన విదేశవస్త్రవ్యాపారము; ధన ప్రవాహము; విదేశీయుల పెట్టుబళ్లు; రైలుదారి, రోడ్లు.	
IV ప్రభుత్వాదాయవ్యయవిధానములు.	40-49
భారతదేశ, అమెరికా, సోవియటు, రష్యా, ఐరిషు ఫ్రీస్టేటు ప్రభుత్వముల ఆదాయవ్యయములు; పన్నులు; పన్నుల భారము.	
V సహకారోద్యమము.	49-63
వివిధదేశముల సహకారోద్యమము; భారతదేశ సహకారోద్యమము; మద్రాసురాష్ట్ర సహకారాభివృద్ధి.	
VI ఆంధ్రరాష్ట్రము.	62-64
జిల్లాల విస్తీర్ణము, జనసంఖ్య, రివిన్యూ; హరిజనులు; పెద్దజమీందారీలు.	
VII ఖద్దరు పరిశ్రమ.	64-67
ఖద్దరు ఉత్పత్తి; విదేశవస్త్రములు, మిల్లు బట్టలు, ఖద్దరు.	

BIBLIOGRAPHY.

(ఈ గ్రంథరచనకు అనుబంధరచనకు తోడ్పడిన పుస్తకముల పట్టిక.)

---

1. History of Rochdale Pioneers
George Jacob Holyoake.

2. Co-operation in India & Abroad
S. S. Talmake.

3. Co-operation at Home & Abroad C. R. Fay.

4. Co-operation in Many Lands .... Gordon.

5. Co-operative Democracy .... Warbasse.

6. Consumer's Co-operative Societies
Charles Gide.

7. The Madras Co-operative Manual (Revised)
Hemmingway.

8. Indian Economics
G. B. Jathar & S. G. Beri.

9. Wealth of India ....Wadia & Joshi.

10. Wealth and Taxable Capacity of India
Shah & Khambata.

11. Sixty Years of Indian Finance.... K. T. Shah.

12. The Economic Advance of
British Co-operation. 1913–'31..... H. J. Twigg.

13. The Report of the Royal Commission
on Agriculture in India

14. The Indian Year Book, 1933.

15. Poverty and Kindred Economic Problems
in India (Govt. of India 1932)

16. Indian Central Banking Enquiry Committee Report, 1931.
17. The Official Year Book of the Australian Commonwealth, 1931.
18. The Canada Year Book, 1932. (Dominion Bureau of Statistics.)
19. The Official Hand Book of the Irish Free State.
20. The Year Book of Agricultural Co-operation, 1932—33.
21. The Whitaker's Almanac, 1932.
22. The Proceedings of the Imperial Conference, 1930.
23. The Indian Crisis .... Fenner Brockway.
24. The Simon Committee Report.
25. India in 1930—31. .... Govt. of India.
26. Life and Experiences of a Bengali Chemist.... Sir P. C. Ray.
27. Economics of Khaddar .... Richard B. Gregg.
28. Young India. .... MAHATMA GANDHI.
29. The Mysore Economic Journal., 1932.
30. Administration Reports of the Working of Co-operative Societies in Madras, 1930—33.

(Other References are given in the body.)

భారతదేశస్థితిగతులు

పీఠిక.

లోక స్థితిగణమునందలి యంకెలవలన భారతదేశము సకల సంపదలకు నిలయమయ్యు ప్రపంచములోని చిన్నచిన్న దేశములకన్నను అర్థోత్పత్తియందు వ్యవసాయపరిశ్రమలందు వాణిజ్యమునందు వెనుకబడియుండుటయు, మనప్రజల విద్య, ఆరోగ్యము, జీవనాధార సౌఖ్యములు ప్రపంచములోని తక్కిన దేశములతో పోల్చిచూచినచో నధోగతిలో నుండుటయు గానవచ్చుచున్నది. దీనికారణ మేమా యని వితర్కించుట మన పనికాదు. ఈ దుస్థితిని తొలగించు టెట్లని యాలోచించుటయే మన కర్తవ్యము.

దేశదారిద్ర్యము మాన్పుటకు చేయవలసిన ప్రథమ చికిత్స గాఢముగా దేశము నావరించియున్న అవిద్యాంధకారమును తొలగించుటయే. అట్లు చేసిననే ప్రజలు కన్నులు తెరచి తమ దుస్థితిని, ప్రపంచములోని అభివృద్ధిని, గాంచి బాగుపడుటకు ప్రయత్నింపగలరు. పాఠశాలలు, గ్రంథాలయములు, ఉపన్యాసములు, సినిమా, రేడియో, ప్రదర్శనములు మొదలగు సమస్త నూతన సాధనములచేతను విద్యావ్యాప్తి గావింపవలెను.

దేశసంపద నభివృద్ధిచేయుటకును ప్రజల ఆదాయమును హెచ్చుచేయుటకును ప్రయత్నించవలెను.

వ్యవసాయమునందు నూతనపద్ధతు లవలంబించవలెను. సాగుచేయవలసిన భూమినంతయు సాగుచేయవలెను. పల్లపు సాగుకొరకు నీటిపారుదలను వృద్ధిచేయవలెను. మంచి ఎరువులు పరికరము లనుపయోగింపవలెను. లాభకరములగు క్రొత్తపంటలను వేయుట మొదలిడవలెను. పంటలను నిలువజేసి లాభసాటి ధరలకు విక్రయించుట కవకాశము కలిగింపవలెను. వ్యవసాయపు పనులకు వలసిన ధనమును చౌకవడ్డీలకు సులభసాధ్యము చేయవలెను. రైతులు కోర్టులలో దిగి పాడుకాకుండ మాధ్యస్థ తీర్మానపద్ధతి ప్రారంభింపవలెను. సంవత్సరము పొడుగున పనిలేనికాలమును వ్యర్థపరచు రైతులకు వారి కుటుంబములకు తీరికవేళలందు పనికలిగించి వారి యాదాయమును వృద్ధిపరుపగల పాడిపంటలకు సంబంధించిన పరిశ్రమలు, అనుగతగృహ పరిశ్రమలు, చేతిపనులు నెలకొల్పవలెను.

దేశములోని ముడిపదార్థములను ఖనిజజంతువృక్ష సంబంధపుటుత్పత్తులను పాడిపంటలను పుట్టినవి పుట్టినట్లు విదేశములకు ఎగుమతిచేసి అధికవెలలకు వానినే తయారువస్తువులుగా దిగుమతిచేసికొను పద్ధతిమాని నిర్మాణకౌశలముచేతను, మానవ పరిశ్రమవలనను యంత్రసాహాయ్యమునను సరకులనెల్ల కొంచెముగనో గొప్పగనో నిర్మాణవస్తువులుగ మార్చి ఎగుమతిచేయుచు మనము సులభముగా చేసికొనలేని వస్తువులను మాత్రమే దిగుమతిచేయవలెను. ఇందులకువలసిన కార్ఖానాలు యంత్రాలయములు స్థాపించి నడుపవలెను.

అర్థోత్పత్తియందు వాణిజ్య వ్యవసాయ పరిశ్రమలందు సమష్టికృషి సమష్టి ప్రయత్నము సమష్టిలాభమునుగల సహకార పద్ధతులను ప్రజలయందు వ్యాపింపజేయవలయును.

దేశప్రజల జవసత్వముల నభివృద్ధిగావించి జీవనాధార సౌఖ్యములు, ఆరోగ్యము కలిగింపవలెను. ఇతరదేశములందువలెనే ఆరోగ్యసూత్రములను రోగనివారణోపాయములను బోధింపవలెను. రోగచికిత్సకుచితవైద్యసహాయము గావింపవలెను జబ్బుపడిలేచిన వారికి విశ్రాంతిగృహములను ఉచితజీవనోపాధియు కలిగింపవలెను. అనాథలకు, అశక్తులకు, వృద్ధులకు, దరిద్రులకు, బాలబాలికలకు, ప్రసూతిస్త్రీలకు, వ్యాధిగ్రస్తులకు దారిద్ర్యమున మరణింపకుండుటకు వలసినజీవనభృతి, ఉపకారవేతనములు, ఇతరసాహాయ్యమును గావింపవలెను.

పైన చెప్పబడిన పనులెల్ల ఎవరుచేయవలెను? వీని కెల్లకావలసిన ధనమెవ రొసగెదరు? ఈగొంతెమ్మకోర్కెలేమి? అని ప్రశ్నింప బనిలేదు. ప్రపంచమునందు నాగరకతగల ప్రతిదేశమందునుగూడ ప్రజాహితైక ప్రభుత్వములు వానియొక్క వివిధశాఖలు, ఉపశాఖలు, నిర్వహించు కార్యములే యివి. ఉన్నదానిలో నూటికి డెబ్బదియైదు వంతుల ఆదాయ మీపనుల కొరకే వినియోగింపబడుచున్నది. వీనికొరకు వలసిన శాసననిర్మాణముగావింపబడుచున్నది, ఈకార్యములను జేయు స్థానిక ఉద్యోగ అనుద్యోగ సంఘములకు సమస్తవిధములగు సాహాయ్యము గావింపబడుచున్నది. అచ్చటి మునిసి

పాలిటీలు, జిల్లాబోర్డులు సహకారసంఘములుకూడ నీ పనులుచేయుచున్నవి. ఈకార్యములెల్ల సక్రమముగా నిర్వహింపజేయుటకు, ఇందుకొరకు తగిన ప్రజాభిప్రాయమును కలిగించుటకును, తాముకూడ పనిచేయుటకును, ఆయా దేశములందలి జనసామాన్యము, స్త్రీపురుషులు, గ్రామ పట్టణ తాలూకా జిల్లా సంఘములుగా నేర్పడి చక్కగా పనిచేయుచున్నారు. అచ్చటి ధనికులు జమీందారులు తమధనము నంతయు స్వార్థములకొరకు భోగవిలాసములకొరకు దుర్వినియోగము చేయక ప్రజోపయోగకర కార్యముల కిచ్చుచున్నారు.

ఈకార్యము లెల్ల సాధించి దేశసేవ చేయుటకు వలసినబుద్ధిని, పూనికను, శక్తిని ఈశ్వరుడు మనదేశ ప్రజలకుగూడ ప్రసాదించునుగాక.

దశాంశభిన్న గణితము.

ప్రపంచస్థితిగతులను గూర్చిన అంకెల పట్టికలందు సాధారణముగా దశాంశభిన్నగణిత పద్ధతి యుపయోగింపబడుచున్నది. ఒక అంకె పూర్ణసంఖ్యకాదనియు నది పదింటనో నూరింటనో వేయింటనో ఒక భాగమనియు తెలుపు గణితపద్ధతికే దశాంశభిన్నగణితపద్ధతి యనిపేరు. దీనిని సూచించుటకుఒక సంఖ్యకుముందు ఒకచుక్కనుంచెదరు. దీనికే దశాంశబిందు వని పేరు. ఈచుక్కతరువాత '.5' అని ఒక అంకెయున్నచో నిది దశాంశభిన్నము; అనగా పదింట 5 భాగములు. '.05' అని యున్నచో నిదిశతాంశము; అనగా నూరింట 5 వంతులు. '.15' అని యున్నచో నూరింట 15 వంతులు. '.652' అని యున్నచో నది సహస్రాంశము; అనగా వేయింట 652 వంతులు. ఇట్లే వరుసగా చుక్కతరువాత ఎన్నిఅంకెలున్న నాయాఅంకెల విలువ పదేసివంతులు తగ్గిపోవును. '51.5' అని యున్నచో 51 అనునది పూర్ణసంఖ్య. దీనివిలువ 51. '.5' అనునది దశాంశము; అనగా పదింట 5 వంతులు. రెండును కలిసి $51\frac{1}{2}$ అగును.

ప్రబోధము.

"మనదేశ దుస్థితిని ఇతర దేశముల యౌన్నత్యముతో పోల్చి చూచిన గాని స్వరాజ్యావశ్యకత స్పష్టపడ నేరదు. ప్రజాసేవకులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రచారకులకు, ఉపన్యాసకులకు, విద్యార్థులకు, అధ్యాపకులకు, నత్యంతోపయోగములగు ప్రపంచ స్థితిగతుల లెక్కలు తెనుగున లేని కొఱతను సోదరుడు శివరావుగారు తీర్చినారు. చదువుకొన్నవా రందరు ఎల్లప్పుడును చేత నుంచుకొనవలసిన గ్రంథ మిది. ఇందలి విషయములను ప్రజలలో బాగుగా వ్యాపింపజేయుట దేశభక్తుల పరమధర్మము.

స్థానిక సంస్థల అధ్యక్షులందరు తమ సంరక్షణక్రింద నున్న విద్యా సంస్థలలోని ఉపాధ్యాయులకు ఈ పుస్తకము నందజేసినచో దేశమునకు నిజమగు విద్యాభివృద్ధికిని తోడ్పడినవా రగుదురు. విద్యార్థు లందరు దీనిని తప్పక గొని శివరావుగా రిట్టి యుపయుక్త గ్రంథముల నింకను ప్రచురించుటకు ప్రోత్సాహ మొసగవలెను. స్వదేశీ ప్రదర్శనములను నడుపువా రీ గ్రంథము నుచితముగా పంచిపెట్టినచో ప్రదర్శనములయొక్క ఉద్దేశములు ఫలించును. ఈ లెక్కలను 'సహకార వసునిలయోద్యమము' నకు అనుబంధముగా ప్రకటించినందులకు కృష్ణాజిల్లా సహకార సమ్మేళనమువారి నభినందించుచున్నాను. ఆంధ్రదేశములోని సహకారసంస్థ లన్నియు నీ గ్రంథమును తమతమ సంఘములకు అందజేసినచో వయోజనవిద్యకు గొప్ప ప్రబోధము కలిగించినవా రగుదురు.

మనదేశములోని గ్రంథకర్తలు తమ రచనలయొక్క ఆధారప్రమాణములను తెలుపు అలవాటు లేకపోవుటచేత వానియొక్క విలువ గ్రహించుట కవకాశము లేకున్నది. ఈ గ్రంథమునం దట్టిలోపము లేకపోవుటవలన నిందలి లెక్కలు విశ్వసనీయములు మాత్రమేగాక పరిశోధకులకు మార్గదర్శకము లగుచున్నవి."

మాగంటి బాపినీడు.

భారతదేశస్థితిగతులు.

లోకస్థితిగణనము.

(STATISTICS)

భారతదేశ ప్రజల దామాషా ఆదాయము.

వివిధ అంచనాలు. *

ఎవరి అంచనా?	ఏ సంవత్సరము?	దామాషా ఆదాయము మనిషి 1 కి సాలుకు ఎన్నిరూపాయలు..
దాదాభాయి నౌరోజీ	1870	రు 20—0—0
బారింగ్ బార్బర్	1882	27—0—0
డిగ్బీ	1898-99	18—0—0
కర్జను ప్రభువు	1900	30—0—0
డిగ్బీ	1900	17—4—0
అట్కిన్సన్	1875	25—0—0
,,	1895	[illegible]4—0—0
,,	1911	50—0—0 80—0—0
వాడియా. జోషీగార్లు	1913-14	44—5—6
షా ఖంబటాగార్లు	1921-22	67—0—6
ఫిండ్లేషిరాస్	1921	107—0—0
,,	1922	116—0—0
సర్ విశ్వేశ్వరయ్యాగారు	1931	80—0—0

---

* విశ్వేశ్వరయ్యాగారివిగాక తక్కిన అంకెలు Indian Economics by G. B. Jathar and S. G. Beri, అనుగ్రంథము నుండి.

ఈ అంకెలవిషయములో గమనింపవలసిన ముఖ్యవిషయములు

1. ధరల తేడాలు: **1913 - 14** లో **45** రూపాయల ఆదాయము **1921 - 22** లో **81** రూపాయలతో సమానము.

2. షా ఖంబటాగార్లు బ్రిటీషురాజ్యము సంస్థానములు కలిపి అంచనా వేసిరి. బ్రిటీషురాజ్యము కొంచె మధిక భాగ్యవంతము గనుక తక్కిన అంచనాల దామాషా తగ్గును.

3. ఫిండేషిరాన్స్ గారి అంచనాలో వేలకువేలు సంపాదించు వృత్తి వంతులు ఉద్యోగుల ఆదాయము చేరినది.

4. వివిధదేశముల ఆదాయములతో నిది పోల్చిచూచునప్పుడు ఆయా దేశీయుల ఆహారవ్యవహారములు కూడ గమనింపవలసి యుండును. అందరికి నొకే జీవనాధారపద్ధతు లుండవు.

5. ఇటీవల **1931** లో బ్యాంకింగు విచారణ సంఘమువారు భారత దేశములోని కర్షకుల దామాషా ఆదాయము ఎంత హెచ్చు మదింపువేసినను సాలుకు తల **1** కి **42—0—0** రూపాయల కన్న లేదని నిర్ణయించినారు. అందువలన మనదేశములో తల **1** కి దామాషా ఆదాయము రోజు 1కి రు 0—1—7 లు.

ఇతరదేశములలో నేడు రోజునకు మనుష్యుని దామాషా. ఆదాయము.

దేశము	ఒక అంచనా	ఇంకొక అంచనా
	రు. అ. పై.	రు. అ. పై.
అమెరికా	3—0—0	5—1—0
ఆస్ట్రేలియా	2—4—0	4—0—8
కెనడా	1—10—4	3—12—9

దేశము	ఒక అంచనా	ఇంకొక అంచనా
	ర. అ. పై.	ర. అ. పై.
ఇంగ్లాండు	2—1—8	3—4—10
జర్మని	1—3—8	1—6—5
జపాను	0—12—9	0—14—3
భారతదేశము	0—1—7	0—2—9 0—3—2

వివిధ దేశములలో సాలుకు మనుష్యునికి వచ్చు దామాషా ఆదాయము (రూపాయలు)

కొన్ని అంచనాలు.

దేశము.	1900 (రూపాయలు)	ఐరోపా సంగ్రామమునకు పూర్వము.	1914	1919	1924
అమెరికా	585	750	1080	1850	3328
బ్రిటీషుదీవులు	...	600	750	1250	1456
జర్మని	630	705	450	520	570
ఫ్రాన్సు	405	495	570	...	603
కెనడా	390	435	600	1420	1511
ఆస్ట్రేలియా	600	480	830	1431	1431
జపాను	...	345	345	198	205
భరతఖండము	17.4.0	30	45	74	80

వివిధ దేశముల సంపద, దామాషా ఆదాయము. *

	దేశము.	వి స్తీర్ణము చతురపు మైళ్లు.	జనసంఖ్య. (1921 జనభా లెక్క)	దేశముయొక్క మొత్తము జాతియసంపద రూపాయలు.	(సం॥)	సాలుకు మనిషి 1కి దామాషా ఆదాయము రూపాయలు.	(సం॥)
1	అమెరికా సంయుక్త రాష్ట్రములు	3027000	11 కోట్ల 93 లక్షలు	320803862000	(1922)	2247	(1928)
2	బ్రిటీషు దీవులు	94000	4 కోట్ల 59 లక్షలు	119200000000	(1925)	1209	(1929)
3	ఆస్ట్రేలియా	2975000	64 లక్షలు	6000000000	(1917)	1431	(1924)
4	కెనడా	3654000	95 లక్షలు	27687000000	(1927)	1737	(1927)
5	దక్షిణాఫ్రికాసమితి	472000	76 లక్షలు	3000000000	(1917)	336	(1923)

* ఈపట్టికలో మొదటిమూడు కాలముల అంకెలును చివరకాలము అంకెలును భారతదేశ ప్రభుత్వమువారు ప్రకటించిన Poverty and Kindred Economic Problems in India అను పుస్తకములోనుండి గ్రహింపబడినవి. నాల్గవ కాలములోని అంకెలు అమెరికా దేశపు 'అఫిషియల్ స్టాటిస్టిక్సు' అను గ్రంథమునుండి గ్రహింపబడినవి.

ఈ అంకెల విషయములో గమనింపవలసిన ముఖ్యవిషయము : చాలా తక్కువ విస్తీర్ణము, జనసంఖ్యయు గల దేశములు సైతము భారతదేశముకన్న అధికధనవంతములుగ నుండుట. ఇట్లని ఆయాదేశములకు మనకన్న అధికమగు సహజసంపద గలదని తలంపరాదు. వాని ధనమునకు గారణ మా దేశముల పరిశ్రమలు, వాణిజ్యము అభివృద్ధి గాంచుటయే.

	దేశము.	వి స్తీర్ణము చతురపు మైళ్ళు	జనసంఖ్య	దేశముయొక్క మొత్తం జాతీయసంపద రూపాయలు	(సం॥)	సాలుకు మనిషీ 1కి దామాషా ఆదాయము రూపాయలు	(సం॥)
6	జెకోస్లావకియా	54000	1 కోటి 43 లక్షలు	9942000000	(1928)	516	(1925)
7	డెన్మార్కు	16000	35 లక్షలు	5360060000	(1928)	801	(1927)
8	ఫ్రాన్సు	213000	4 కోట్లు 10 లక్షలు	60000000000	(1925)	603	(1928)
9	జర్మనీ	181000	6 కోట్లు 26 లక్షలు	59500000000	(1925)	570	(1925)
10	ఇటలీ	120000	4 కోట్లు 10 లక్షలు	25000000000	(1925)	345	(1927)
11	జపాను	260000	8 కోట్లు 34 లక్షలు	5107000000	(1928)	198	(1925)
12	స్పెయిన్	195000	2 కోట్లు 20 లక్షలు	42103000000	(1928)	551	(1920)
13	పోలెండు	150000	3 కోట్లు	14000000000	(1928)	222	(1928)
14	హంగేరీ	36000	85 లక్షలు	3155200000	(1924)	339	(1927)
15	రష్యాసోవియట్ సమితి	8240000	14 కోట్లు 70 లక్షలు	......	...	144	(1925)
	,, ఐరోపాలోని భాగము	...	...	50000000000	(1924)	...	...
16	భారతదేశము బ్రిటీషు పరగణాలు	1094000	25 కోట్లు 70 లక్షలు	45000000000	(1922)	120	(1929)

ప్రజల విద్యాజ్ఞానము.

	100 మంది పురుషులలో చదువగల వారు 5 సం॥ ప్రాయము పైవారు	100 మంది స్త్రీలలో చదువ గలవారు 5 సం॥ ప్రాయము పై బడినవారు.
తిరువాన్కూరు	38.0	17.3
కొచ్చిను	31.7	11.5
బరోడా	24.0	4.7
బ్రిటీషు ఇండియా	14.4	2.0
యావద్భారత దేశము	13.9	2.1
మైసూరు	14.3	2.2
హైదరాబాదు	5.7	0.8
రాజపుటానా ఏజన్సీ	6.8	0.5
కాశ్మీరము	4.6	0.3

(సైమను నివేదిక పుట 382)

ఇవి 1921 జనాభా ప్రకారము గుణింపబడిన లెక్కలు. 1931 జనాభాను బట్టి చూచినచో తగ్గును. 1911 లో బ్రిటీషు ఇండియాలో చదువగల పురుషులు 12 మంది; 1881 లో 8 మంది. పాశ్చాత్యదేశముల లోను అధినివేశములలోను నూటికి 98 మంది చదువగలవారు.

ఇట్టి స్థితిలో	కెనడాలో 290	మందికి ఒక ప్రాథమిక	పాఠశాల కలదు.
	దక్షిణాఫ్రికాలో 350	,,	,,
	న్యూజిలాండులో 500	,,	,,
	ఆస్ట్రేలియాలో 520	,,	,,
	భరతఖండమున 1400	,,	,,

ప్రాథమిక విద్యకొరకు తల 1 కి సంవత్సరమునకు చేయబడు వ్యయము.

అమెరికా	రు 16—4—0 లు
ఇంగ్లాండు	9—0—0
ఫ్రాన్సు	9—0—0
డెన్మార్కు	17—5—0
జపాను	7—0—0
భరతఖండము	0—2—0

వివిధ దేశముల జనన మరణములు.

(1930 సం॥ అంచనా)

దేశము.	చతురపు మైలుకు జనసంఖ్య ఒత్తిడి ఎంత?	1000 మంది జనసంఖ్యకు జననము లెన్ని ?	1000 మంది జనసంఖ్యకు మరణము లెన్ని ?		1000 పుట్టుకలకు 1 సం॥ లోపు శిశు మరణము లెన్ని ?
1 బ్రిటీషు దీవులు (ఇంగ్లాండు స్కాట్లాండు ఉత్తర ఐర్లాండు.)	485.41	16.8	11.8		76
1 (ఎ) ఇంగ్లాండు వేల్సు మాత్రము	649.	16.3	11.4		60
2 ఆస్ట్రేలియా	2.20	19.9	8.6		47
3 న్యూజీలాండు	14.51	18.8	8.6		34
4 దక్షిణాఫ్రికాసమితి	16.48	26.6	9.1		70
5 కెనడా	2.70	24.0	11.6		92
6 ఐరిషు ఫ్రీస్టేటు	...	19.8	14.1		67
7 అమెరికా	40.56	18.9	11.9	(1929)	68
8 జర్మని	347.66	17.5	11.1		84

1933

దేశము.	చతురపు మైలుకు జన సంఖ్య ఒత్తిడి ఎంత?	వేయి మంది జన సంఖ్యకు జననము లెన్ని ?	వేయి మంది జనసంఖ్యకు మరణము లెన్ని ?	వేయి పుట్టుకలకు 1 సం॥ లోపు శిశు మరణము లెన్ని ?
9 ఫ్రాన్సు	193.41	17.7	15.7	79
10 స్విజర్లాండు	243.	17.3	12.2	50
11 ఇటలీ	358.16	26.2	13.7	120
12 బెల్జియం	685.68	18.4	15.0	104
13 స్పెయిను	115.77	29.0	17.0	117
14 సోవియటురష్యా	63.78	44.4	18.8	...
15 జపాను	337.70	33.0	20.0	142 (1929)
16 ఈజిప్టు	57 11	36.5	37.3	159 ,,
(వ్యవసాయ ప్రదేశములలో)	104.7			
17 సింహళము	216.29	34.7	24.9	187 ,,
18 భరతఖండము *	117.	35.99	26.85	180.83

షరా:—దామపాలెడుర్దాయము: బ్రిటీషు దీవులలో 51.5; అమెరికాలో 50. ఫ్రాన్సులో 48.4; జర్మని ఇటలీలో 47; జపానులో 41.3; భరతఖండములో 23.

* పై అంకెలు "Official Year Book of Australia" నుండి,స్వీకరింపబడినవి. భారతదేశము నందలి మరణ సంఖ్యలో చాలవరకు నివారించుటకు వీలుగలట్టి మలేరియా మొదలగు జ్వరములవలననే సంభవించుచున్నవి. ఇతరదేశములకన్న మనదేశములో దారిద్ర్య మధికము. పుష్టికరమగు ఆహారములేదు. రోగచికిత్సకు శక్తిలేదు. రోగనివారణకు అవకాశములేదు, జనుల యజ్ఞానమును బాపగల విద్యలేదు. ఇతరదేశము లందువలె మన దేశము నందు నిండుకొరకమితకృషి చేయవలసి యున్నది. ప్రభుత్వము ప్రజల

ఆరోగ్యము కొరకు విద్యకొరకు తగినంత సొమ్ము ఖర్చుపెట్టవలెను. ప్రజలు సహకారోద్యమ మాదిగాగల స్వయంకృషి ప్రయత్నములుచేసి యిందుకు తోడ్పడవలెను.

---

* వివిధ దేశప్రజల దామాషా ఆయుర్దాయములు.

దేశము	ప్రాణముతో పుట్టువారు.	10 సంవత్సరములు బ్రతుకువారు.	20 సం॥లు బ్రతుకువారు	30 సం॥లు బ్రతుకువారు	60 సం॥లు బ్రతుకువారు	80 సం॥లు బ్రతుకువారు
		(పురుషులు)				
భారతదేశము	22.59	33.26	27.46	22.45	10.00	3.06
జర్మని	47.41	52.01	43.43	35.29	13.18	4.41
డెన్మార్కు	54.90	55.10	46.30	38.00	15.20	5.10
ఇంగ్లాండు, వేల్సు	51.50	53.08	44.21	35.81	13.78	4.96
ఫ్రాన్సు	45.74	49.75	41.53	34.35	13.81	4.87
		(స్త్రీలు)				
భారతదేశము	23.31	33.74	27.96	22.99	10.11	3.06
జర్మని	50.68	53.99	45.35	37.30	14.17	4.52
డెన్మార్కు	57.90	56.70	48.00	40.10	16.50	5.50
ఇంగ్లాండు, వేల్సు	55.35	55.91	47.10	38.54	15.48	5.49
ఫ్రాన్సు	49.13	52.03	44.02	36.93	15.08	5.38

ఈ అంకెలు బ్రిజ్ నారాయణ్ గారివి. Jathar & Beri (1931) పుట 53. ఇది చూచినచో మనదేశ స్త్రీ పురుషులెంత బలహీనముగ నున్నారో తెలియగలదు. దారిద్ర్యము, వైద్య సహాయములేమి, శిశుమరణములను విపరీతము చేసినది, విద్యాబుద్ధులు నేర్చి దేశమునకు సంఘమునకు నుపకరింపగల తరుణవయస్కుల మరణముల త్యధికముగ నున్నవి.

వివిధదేశ ప్రజల ఆర్థిక జీవనము, వృత్తులు.

వృత్తి.	భరతఖండము	ఫ్రాన్సు	ఇంగ్లాండు	అమెరికా.
		నూటి కెందరు ?		
1 ముడిసరకుల ఉత్పత్తి- భూమిమున్నటు.	73.15	42	10	44
2 పరిశ్రమలు, ఎగుమతి దిగుమతి వరకము.	17.59	44	74	36
3 పరిపాలనశాఖ ఉద్యోగములు వృత్తులు.	3.12	14	16	20.16
4 వివిధవృత్తులు	6.14			

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి అంచనా.

దేశము	వ్యవసాయమువలన జీవించువారు నూటి కెందరు ?	పరిశ్రమలవలన జీవించువారు నూటికెందరు ?	వర్తకమువలన జీవించువారు నూటికెందరు ?
అమెరికా	22.0	29.3	15
జర్మనీ	30.5	38.1	...
ఫ్రాన్సు	38.3	31.1	12.9
కెనడా	35.0	26.9	13
ఇంగ్లాండు-వేల్సు	7.0	40.0	14
భారతదేశము	71.2	11.2	5.9

Acc. No. 10551

ప్రపంచములో నిరుద్యోగుల సంఖ్య.

ఇంగ్లాండు స్కాట్లాండు వేల్సు	29 లక్షలు
జర్మనీ	52 లక్షల 50 వేలు
అమెరికా సం॥ రాష్ట్రములు	1 కోటి
భారతదేశము	4 కోట్లు

---

* వ్యవసాయ పరిశ్రమలవలని ఆదాయము.

సాలుకు జనులఆదాయము తల 1 కి ఎన్ని రూపాయలు ?

దేశము	పరిశ్రమలవలన	వ్యవసాయమువలన	మొత్తము
1. అమెరికా సంయుక్త రాష్ట్రములు	1300	286	1586
2. కెనడా	1047	464	1511
3. బ్రిటీషుదీవులు	808	80	888
4. స్వీడన్	334	129	518
5. జపాను	120	85	205
6. భారతదేశము *	13	67	80

ఇవి మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి అంకెలు (1932)

---

* భారతదేశసంపద, ప్రజల దామాషా ఆదాయము నభివృద్ధిచేయుటకు మార్గములు లేకపోలేదు. మనదేశములో ప్రకృతిసంపద యమితముగా కలదు. మనభూమిని పూర్తిగాసాగుచేసి గనులు త్రవ్వి పరిశ్రమల నభివృద్ధిచేసినచో సాలుకు వేయికోట్ల రూపాయలు రాగలవనియు అమెరికా దేశముతో పాటు ఆర్థికాభివృద్ధికలుగుట కవకాశముకలదనియు షా మున్నగు అర్థశాస్త్రజ్ఞులు నిర్ణయించినారు.

జనసంఖ్య.

మన దేశములోని జనసంఖ్య అధికము కాదు.

మన దేశజనసంఖ్య వృద్ధియు అధికము కాదు.

1871 నుండి 1921 కి వృద్ధి నూటికి.	భరతఖండము	5.1 %
	ఫ్రాన్సు	5.7 %
	బ్రిటీషు దీవులు	66.8 %
పది సం॥ లకు దామాషా వృద్ధి:	భరతఖండము	1.0 %
	ఫ్రాన్సు	1.15%
	బ్రిటీషు దీవులు	13.3 %

శాస్త్రప్రకారము పదేండ్లకు నూటికి 10% చొ॥ వృద్ధి పొందవచ్చును. భారతదేశమున 1921 లో 31 కోట్లునుండి 1931 లో 35 కోట్లకు జనసంఖ్య వృద్ధి 10.2.% అయియున్నది.

గ్రామములందు జనసంఖ్య	87.28%
పట్టణములందు	11.59%
ఎక్కడనున్నది తెలియదు	1.13%
	100

వివిధదేశముల భూసారము, పంటలు.

వివిధదేశములయొక్క భూమిలోని తారతమ్యము చూచినను భరతఖండమునకు ప్రకృతి సంపద అధికమని తెలియును.

మొత్తము భూమిలో ఆయారకము నూటికి ఎన్నివంతులు ?

దేశము		సాగు వ్యవసాయభూమి	తోటలు	పచ్చిక బయళ్లు	ఇతర పంటలు	అడవులు	నిరుపయోగపు భూమి
ఫ్రాన్సు		47.6	.1	20.2	2.2	18.8	7.7
	ద్రాక్షతోట	3.41		...		...	
బ్రిటీషు దీవులు		26.8	.4	43.4	.1	4.6	24.7

దేశము		సాగు, సాగుయోగ్యభూమి	తోటలు	పచ్చిక బయళ్ళు	ఇతర పంటలు	అడవులు	నిరుపయోగ భూమి
జర్మనీ		50.4	.9	16.9	...	27.4	4.1
	ద్రాక్షతోటలు	.3					
ఇటలీ		51.9	1.2	21.2	1.2	17.3	3.9
	ద్రాక్షతోటలు	3.3					
కెనడా		31.4	.6	26.5	...	26.5	23.5
భరతఖండము. బ్రిటీషు రాజ్యము		62	...	...	1.0	14	20
ఆస్ట్రేలియా		21	...	50	...	...	25

1919—1920, 1920—1921, సంవత్సరములలో దామాషా ప్రకారము ఆయా దినుసులు యకరమునకు ఎన్ని (lb) పౌనులు పండుచున్నవి.

దేశము	గోధుమ	బార్లి	మొక్కజొన్న	అవిసె	వరిధాన్యము
బ్రిటీషుదీవులు	1861	1550	...	...	...
ఫ్రాన్సు	1185	1015	882	429	534
ఇటలీ	900	775	1354	463	3500
అమెరికా	775	1077	1684	330	1755
కెనడా	748	1077	3046	321	...
ఆస్ట్రేలియా	775	802	1425	347	...
జపాను	1496	1487	1487	401	3232
భరతఖండము (బ్రిటీషురాజ్యము)	677	994	1163	255	1336

ఈఅంకెలు వాడియా, జోషీగార్ల పుస్తకమునుండి. ఇట్లు ప్రకృతి సంపదకలిగియు అర్థోత్పత్తిలో భరతఖండము వెనుక బడి యున్నది. తక్కిన దేశములు పురుష ప్రయత్నమువలన ప్రభుత్వ సహాయమున నభివృద్ధి గాంచుచున్నవి.

* వ్యవసాయము కొరకు ప్రభుత్వము చేయు వ్యయము.

దేశము	ఏసంవత్సరపు అంచనా?	1000 మంది జనసం ఖ్యకు ఎన్ని రూపాయలు	1000 యకరములకు ఎన్ని రూపాయలు
అమెరికా సంయుక్త రాష్ట్రములు	1919-20	1020	210
బ్రిటిషు దీవులు	1921	960	1880
జర్మని	1910	945	185
ఇటలీ	1925-26	255	184
బ్రిటిషు ఇండియా	1924-25	34	50

వివిధ దేశములలోని రైతుల పొలములు, దామాషా విస్తీర్ణము (Average Agricultural Holding)

ఖండముయొక్క విస్తీర్ణము.

దేశము	§ యకరములు
ఇంగ్లాండు	62.0
జర్మని	21.5
ఫ్రాన్సు	20.25
డెన్మార్కు	40.0
బెల్జియం	14.5
హాలెండు	26.0
అమెరికా సంయుక్త రాష్ట్రములు	148.0
జపాను	3.0
చైనా	3.25
భారతదేశము (వంగదేశము)	2.2

‡ 1921 వ సం॥ జనాభా లెక్క ప్రకారము దామాషాగా రైతుకు తల 1కి యకరములు.	
బొంబాయి	12.2
పంజాబు	9.2
మధ్యరాష్ట్రములు బీరారు	8.5
బర్మా	5.6
మద్రాసు	4.9
వంగరాష్ట్రము	3.1
బిహారు ఒరిస్సా	3.1
అస్సాము	3.0
సంయుక్త పరగణాలు	2.5

*The Punjab Peasant. by—Darling (quoted in Indian Banking Enquiry Report Page 41.)

§ Life and Experiences of a Bengali Chemist, Sir P. C. Ray, Royal Agricultural Commission 1928

‡ 1931 జనాభా ప్రకారము ఇది 8 వ వంతు తగ్గును.

చిన్న చిన్న మళ్లు ఎంత అనర్థదాయకములో పెద్దపొలము లెంత ఉపయోగకరములో వేరుగా చెప్పనక్కరలేదు. వంగదేశము శాశ్వత జమీందారీ బందోబస్తుగల పరగణా. తక్కిన పరగణాలలో రైత్వారీపద్ధతి. అందువలన తక్కిన పరగణాలలోని పొలము లింకను చిన్న చిన్నవిగా నున్నవి.

వివిధదేశముల పశుసంపద,

జీవజంతువులు. (1930 సంవత్సరము) *

దేశము.	గుఱ్ఱములు.	పశువులు.	గొఱ్ఱెలు.	పందులు.
బెల్జియము	1245971	1758654	...	1249621
జెకోస్లావకియా	747650	4538904	836049	3088025
డెన్మార్కు	494465	3057438	190984	4871897
ఫిన్లాండు	394850	1902600	1310000	426000
ఫ్రాన్సు	2985650	15631140	10451760	6101810
జర్మని	3519504	18431207	3500923	23364565
బ్రిటీషు దీవులు	1211825	7758551	24669494	2669925
ఐరిషు ఫ్రీస్టేటు	447699	4038344	3515147	1052217
ఇటలీ	967406	6892722	9896038	3157434
స్వీడన్	653000	3060000	652000	1761067
స్విజర్లాండు	140023	1609073	183888	924271
రష్యా (సోవియట్ సమితి)	31158400	52581700	89859900	12182700
కెనడా	3295000	8937000	3696000	4000000
అమెరికా సం|| రాష్ట్రములు	12803000	58955000	51911000	52823000
దక్షిణాఫ్రికా సమితి	856040	10517984	45010446	835236

* Canada Year Book (1932.)

దేశము.	గుఱ్ఱములు.	పశువులు,	గొఱ్ఱెలు.	పందులు.
ఆస్ట్రేలియా	1845614	11202134	104558342	1018324
న్యూజిలాండు	297195	3765668	30841287	487739
జపాను	1490360	1488240	20728	706151
బ్రిటీషు ఇండియా	2218803	146958583	35783401	...

దేశము.	1920 లో లెక్కల ప్రకారము 100 మందికి ఎన్ని పశువులు ?	1927 లో లెక్కల 100 మంది జనసంఖ్యకు ఎన్ని గొఱ్ఱెలు ?
ఆస్ట్రేలియా	259	167
న్యూజిలాండు	150	1854
దక్షిణాఫ్రికా సమితి	120	578
ఐరిషు ఫ్రీస్టేటు	136	105
కెనడా	80	37
భరతఖండము	61	7

ప్రపంచ ఉత్పత్తులు * — దిగసులు

గోధుమ. మొత్తము ప్రపంచ ఉత్పత్తి : 5450 లక్షల క్వార్టర్లు 1931 (క్వార్టరుకు 480. lb పౌనులు)

	1930 నికరపు లెక్క లక్షల క్వార్టర్లు	1931 అంచనా లక్షల క్వార్టర్లు
1 సోవియట్ రష్యా	1300	1250
2 అమెరికా సంయుక్త రాష్ట్రములు	1060	1110
3 కెనడా	490	370
4 భారతదేశము	490	430
5 అర్జంటీనా	300	300

* అంకెలు Whitkers Almanack నుండి.

గోధుమ.	1930 నికరపు లెక్క లక్షల క్వార్టర్లు	1931 అంచనా లక్షల క్వార్టర్లు
6 ఫ్రాన్సు	290	320
7 ఆస్ట్రేలియా, న్యూజిలాండు	270	220
8 ఇటలీ	260	310
9 స్పెయిన్	180	180
10 జర్మని	170	180
11 రోమేనియా	160	140
12 ఉత్తర ఆఫ్రికా, ఈజిప్టు	130	140
13 యుగోస్లావియా	110	110
14 పోలెండు	100	90
15 హంగెరీ	100	80
16 బల్గేరియా	70	70
17 జెకోస్లావకియా	60	50
18 బ్రిటీషు దీవులు, ఐరిషు ఫ్రీస్టేటు	50	50
19 జపాను, కొరియా	50	50

బియ్యము	(టన్నులు)
భారతదేశము	49000000
జపాను, కొరియా	15000000
ఇండో-చైనా	6000000
హాలెండు-తూర్పు ఇండీస్ దీవులు	5000000
సయాము	4000000
జావా, మదుర	4000000
ఫిలిపైన్ దీవులు	4000000
ప్రపంచపు ఉత్పత్తి	87000000

దూది	(టన్నులు)*
అమెరికా సంయుక్త రాష్ట్రములు	3000000
బ్రిటీషు ఇండియా	900000
చైనా	400000
ఈజిప్టు	370000
సోవియట్ రష్యా	270000
ప్రపంచ ఉత్పత్తి	5600000

* టన్ను అనగా 2240 lb పౌనులు   వీశెకు 3 lb పౌనులు
పుట్టికి 500 lb పౌనులు   80 తులములు 2.0571 lb పౌనులు

బంగారము	ట్రాయిఔన్సులు
దక్షిణాఫ్రికా సమితి	10700000
అమెరికా సంయుక్తరాష్ట్రములు ఫిలిప్పైను దీవులు	2200000
కెనడా	2100000
మెక్సికో	650000
ఆస్ట్రేలియా-న్యూజిలాండు	650000
దక్షిణరొడేశియా	548000
భారతదేశము	360000
ప్రపంచ ఉత్పత్తి	19000000

ఉప్పు	టన్నులు
అమెరికా సంయుక్త రాష్ట్రములు	7000000
జర్మనీ	3000000
సోవియట్ రష్యా	3000000
చైనా	2400000
బ్రిటీషు దీవులు	2000000
భారతదేశము	1800000
ఫ్రాన్సు	1600000
ప్రపంచఉత్పత్తి	28000000

పంచదార (చెఱకుగడలనుండి)	(టన్నులు)
భారతదేశము	3250000
క్యూబా	3075000
జావా	2975000
హవాయి	870000
ఫార్మోసా	800000
ఫిలిప్పైన్ దీవులు	790000
పోర్టోరికో	700000
ఆస్ట్రేలియా	540000
ప్రపంచఉత్పత్తి	16250000

పంచదార (బీటుదుంపలనుండి)	(టన్నులు)
జర్మనీ	2500000
సోవియట్ రష్యా	1775000
ఫ్రాన్సు	1190000
అమెరికా సంయుక్త రాష్ట్రములు	1160000
జెకోస్లావకియా	1130000
పోలెండు	760000
ప్రపంచఉత్పత్తి	11500000

తేయాకు	టన్నులు	పొగాకు	టన్నులు
చైనా	400000	అమెరికా సంయుక్త రాష్ట్రములు	680000
భారతదేశము	193000	బ్రిటీషు ఇండియా	600000
సింహళము	114000	సొవియట్ రష్యా	180000
హాలెండు తూర్పుఇండీస్ దీవులు	75000	గ్రీసు	70000
జపాను	39000	ప్రపంచఉత్పత్తి	2000000
ప్రపంచఉత్పత్తి	840000		

వివిధ దేశములలోని ఉప్పు వాడకము.

(పరిశ్రమలకు కలిపి) 1921 - 22 లో తల 1 కి ఎన్ని lb పౌనులు ?

(3 పౌనులొక వీశె)

భారతదేశము	12
ఆస్ట్రియా	16
బెల్జియం	16.5
ఇంగ్లాండు	40
ఫ్రాన్సు	18
హాలెండు	11.5
ఇటలీ	20
పోర్చుగల్	35
రష్యా	18
స్పెయిన్	12
ప్రష్యా (జర్మనీ)	14
స్వీడన్; నార్వే	9.5
స్విజర్లాండు	8.5

భారతదేశ రైతుల ఋణభారము.

రాష్ట్రము.	గ్రామములందలి మొత్తము ఋణభారము.*	రిమార్కులు.
1 బీహారు, ఒరిస్సా	155 కోట్ల రూపాయలు	దీనిలో 24 కోట్లు భూస్వాములది; 129 కోట్లు రైతులది; 2 కోట్లు ఇతరులది
2 మద్రాసు	150 కోట్ల రూపాయలు	గ్రామములందు పట్టణములందును రైతులకుగల ఋణమిందు చేరినది.
3 బొంబాయి	81 కోట్ల రూపాయలు	(ఉజ్జాయింపు అంచనా)
4 వంగ రాష్ట్రము	100 కోట్ల రూపాయలు	దీనిలో 62 కోట్లు దీర్ఘ వాయిదాల ఋణము
5 బర్మా	50-60 కోట్ల రూపాయలు	(ఉజ్జాయింపు అంచనా)
6 పంజాబు	135 కోట్లరూపాయలు	...
7 మధ్యరాష్ట్రములు	36 కోట్ల రూపాయలు	భూస్వాముల ఋణము 6 కోట్లు. రైతుల ఋణము 30 కోట్లు
8 సంయుక్తరాష్ట్రము	124 కోట్ల రూపాయలు	దీనిలో అన్నిరకముల వ్యవసాయకూలీల ఋణము చేరినది
9 అస్సాము	22 కోట్ల రూపాయలు	
10 మధ్యప్రాంతములు (Central Areas)	18 కోట్ల రూపాయలు	ఢిల్లీ, అజ్మీరు, మీర్వారు 3 కోట్లు చొప్పున ఋణములు చేరినవి.
11 కూర్గు.........	35 మొ॥ 50 లక్షల రూపాయలు	...

మొత్తము ఋణము 876 కోట్ల 45 లక్షల రూపాయలు లేక 900 కోట్లరూ॥లు

* Indian Central Banking Enquiry Committee Report Vol. I. Part II. Page. 31

దేశములో అర్థము నుత్పత్తిచేయుని తరగతులవారి లాభములు (నాలియానా) *

1 గ్రామములందలి ఋణభారపు మొత్తము 900 కోట్ల రూపాయలపైన నూటికి సాలుకు 10 రూపాయలు వడ్డీ చొప్పున — 90 కోట్ల రూపాయలు

2. గ్రామములందలి దుకాణదారుల లాభములు. ఏడులక్షల ఏబదివేల గ్రామములపైన గ్రామము 1 కి 100 రూ. చొప్పున — 7 కోట్ల 5 లక్షల రూ॥

3 భూకామందులకు చెల్లవలసిన శిస్తు. ఇది ప్రభుత్వమువారి శిస్తుతో సమానమని యూహింప వచ్చును. — 35 కోట్ల రూపాయలు.

4 దేశములోని స్థానిక పెట్టుబళ్ళు రమారమి 100 కోట్లని యూహింపగా దాని పైన 100 కి 10 రూపాయల చొప్పున వడ్డీ — 10 ,,

5 చిన్నవర్తకులు, యజమానులు, మొదలగు వారి వివిధలాభములు. — 7 కోట్ల 5 లక్షల రూ

150 కోట్ల రూపాయలు

భారతదేశపు సాగుభూమి 1924 — 25.

	మొత్తము భూమిలో నూటికెన్ని వంతులు	
	బ్రిటిషు పరగణాలు	సంస్థానములు
అడవులు	13.0	12.8
సాగునాలాయఖు	22.7	17.4
సాగులాయఖు	23.0	12.0
బంజరు	7.	9.5
పైరువేసిన భూమి	34.2	48.3
మొత్తము యకరములు	7000 లక్షలు	4610 లక్షలు

* ఇది షాగారి అంచనా. (Wealth and Taxable Capacity) ఈ భారము సామాన్యరైతు తలపైన కార్మికుని తలపైన బడుచున్నది.

1930-31 భారత దేశ కృషిసంబంధపు లెక్కలు.

	యకరములు.		యకరములు
సర్వేచేయబడిన విస్తీర్ణము	745524108		
సంస్థానముల భూమి	76179399		
నికరపు విస్తీర్ణము	669344769		
సాగుభూమి	229115236	సాగుచేయబడిన నికరపు విస్తీర్ణం	229115236
		హాలుసాలు బంజరు	49617618
సాగులేని భూమి	49617618	సాగులాయఖుబంజరు	154016726
		సాగునాలాయఖు	146810510
అడవులు	87962385		

పల్లం సాగు.

	యకరములు
గవర్నమెంటు కాలువలక్రింద	22159951
ప్రైవేటు	3716383
చెరువుల క్రింద	6765234
నూతుల క్రింద	11745107
ఇతర ఆధారములు	5310541
మొత్తం నీటిపారుదల	49697216

(1921-26) 5 సంవత్సరముల లకు నీటిపారుదల 46690000

పైర్లు : మెరక పల్లం కలిసి.

	యకరములు
ధాన్యములు, అపర దినుసులు	202735765
తెలపు దినుసులు	16457557
నారలు	18322404
గొడ్లమేత	9299888
పండ్లు కూరగాయలు	5146769
వివిధపంటలు, (ఆహార యోగ్యములు)	1724463
ఇతరములు	1070483
మొత్తము పైర్లు	261913193
ఒకేమారుకన్న హెచ్చు సార్లు చల్లినపైర్లు	32798193
నికరం పైర్లభూమి	229115236

షరా:—సాగు వి స్తీర్ణము కన్న పెరువేయు వి స్తీర్ణము అధికముగా నుండుటకు కారణము రెండుమార్లు చల్లుచుండుటయే. దారిద్ర్యమువలన నిజముగా సాగుచేయతగిన భూమిలో మూడవవంతు మాత్రమే సాగుచేయబడుచున్నది.

ప్రపంచములోని 20 దేశముల ఎగుమతులు దిగుమతులు కలిసిన మొత్తము వ్యాపారము.

దేశము.	1913 లో ఎన్ని డాలర్ల విలువది? (లక్షలు)	1913 లో ప్రపంచములో ఎన్నవ స్థానము నాక్రమించినది?	1913 లో ఎన్ని డాలర్ల విలువది? (లక్షలు)	1930 లో ప్రపంచములో ఎన్నవ స్థానము నాక్రమించినది?
బ్రిటీషుదీవులు	57641	1	74383	1
అమెరికా సం॥రాష్ట్రములు	42052	3	67813	2
జర్మని	49662	2	51697	3
ఫ్రాన్సు	29532	4	37403	4
కెనడా	10953	9	18749	5
నెదర్లాండ్సు	28144	5	16665	6
బ్రిటీషు ఇండియా	13760	7	16135	7
బెల్జియం	15964	6	15973	8
ఇటలీ	11883	8	15426	9
జపాను	6768	12	14563	10
ఆర్జంటినా	8722	10	13059	11
ఆస్ట్రేలియా	7246	11	8827	12
స్విజర్లాండు	6361	14	8602	13

* డాలరు మూడురూపాయలు చొప్పున చూనుకొనుడు.

అంకెలు Canada Year Book.

మొత్తము వ్యాపారము దేశము.	1913 లో ఎన్ని డాలర్ల విలువది? (లక్షలు)	1913 లో ప్రపంచములో ఎన్నవస్థానము నాక్రమించినది?	1913 లో ఎన్ని డాలర్ల విలువది? (లక్షలు)	1930 లో ప్రపంచములో ఎన్నవ స్థానము నాక్రమించినది?
స్వీడన్	4459	16	8586	14
డెన్మార్కు	3791	17	8448	15
బ్రిటీషు దక్షిణాఫ్రికా	3304	18	6448	16
బ్రెజీలు	6407	13	5751	17
స్పెయిన్	4562	15	5577	18
నార్వే	2501	19	4641	19
న్యూజిలాండు	2062	20	4193	20

		వైశాల్యము.	జనసంఖ్య
1 ఆర్జంటినా దక్షిణఅమెరికా	రిపబ్లికు	1132000	10522000
2 బ్రెజీలు	,,	3300000	40000000

ఇతరదేశముల వైశాల్యములు మఱియొక పట్టికలో నున్నవి. పోల్చి చూచుకొనునది.

భారత దేశ ఎగుమతులు *

	1928-29	1931-32	1931-32లో
మొత్తము విలువ	330 కోట్ల రూపాయిలు	200 కోట్ల రూపాయిలు	మొత్తము ఎగుమతిలోని సరకు నూటి కెన్నివంతులు?
కొన్ని సరకుల తబ్సీళ్లు.			
1 (ముడి) జనుము	323492000	111881000	7.18
2 జనపనారసరకు	369049000	219242000	14.06
3 దూది	666910000	237819000	15.26

---

* ఎగుమతులన్నియు నిర్మాణవస్తువులుగా చేయతగిన ముడిపదార్థముల గుట గమనింపుడు.

		1928-29	1931-32	1931-32 లో
	మొత్తము ఎగుమతులు	330 కోట్ల రూపాయిలు	200 కోట్ల రూపాయిలు	మొత్తము ఎగుమతిలో నీ సరకు నూటి కెన్నివంతులు?
	కొన్ని సరకుల తబ్సీళ్లు.			
4	నూలుసరకు	77956000	48183000	3.09
5	ధాన్యము, అపరములు పిండి	336942000	203718000	13.07
6	తేయాకు	266044000	194374000	12. 4
7	విత్తులు	296252000	145883000	9.30
8	లోహములు, ఖనిజములు	89103000	54710000	3.51
9	తోళ్లు, పదనుచేసిన చర్మములు	94482000	53520000	3.43
10	పచ్చితోళ్లు, చర్మములు	95598000	36571000	2.34
11	ముడిఉన్ని, ఉన్నిసరకు	59071000	33673000	2.16
12	మైనము (Para fine wax)	24554000	23174000	1.49
13	తెలికపిండి (Oilcake) (వేరుశనగపిండి)	38418000	20068000	1.39
14	లక్క	86426000	18394000	1,18
15	కాఫీ	16925000	9450000	.61
16	రంగులుచేయు పదార్థములు	11805000	8694000	.56
17	పొగాకు	12947000	8502000	.55
18	నూనెలు	8663000	5723000	.37
19	ఎముకలు (పరిశ్రమలకొరకు)	6232000	4514000	.29
20	(ముడి) రబ్బరు	19985000	4458000	.28
21	బ్రిషులకు, చీపుళ్లకు పనికివచ్చు పీచు	2592000	2043000	.13

భారతదేశపు దిగుమతులు. *

మొత్తము దిగుమతుల విలువ కొన్ని సరకుల తప్సీళ్లు.	1928—29 253 కోట్ల రూపాయలు వేల రూపాయలు	1931—32. 165 కోట్ల రూపాయలు	1931—32లో మొత్తము దిగుమతులవిలువలో నూటికెన్నివంతులు
1 నూలు నూలు సరకులు	67,1516	26,1881	20.72
2 మెషినరీ, యంత్రములు మిల్లుసామాను	18,3604	10,9234	8.64
3 లోహములు, ఖనిజములు (Ores)	26,8884	9,7765	7.74
4 తైలములు (తైలద్రవ్యములు)	11,6323	9,7226	7.69
5 పంచదార	16,0895	6,1653	4.88
6 వాహనములు (Vehicles)	11,0060	4,4847	3.55
7 పనిముట్లు, పరికరములు Instruments apparatus and appliances.	4,9171	3,6920	2.92
8 ముడిపట్టు, పట్టుసరకులు	5,0067	2,7356	2.70
9 రంగులు (Dyes)	2,8831	2,6765	2,16
10 ఇనుపసామానులు	5,2828	2,6091	2.12
11 రసాయనిక ద్రవ్యములు అరఖులు(Chemicals)	2,4794	2,5697	2.06
12 కాగితములు, అట్టలు	3,2995	2,5024	2.03
13 మద్యములు	3,5716	2,2686	1.98

* ఈ అంకెలు Indian year Book (1933) లోనివి.

మొత్తము దిగుమతుల విలువ కొన్ని సరకుల తప్పళ్లు.	1928—29 253 కోట్ల రూపాయిలు వేల రూపాయలు	1931—32. 165 కోట్ల రూపాయలు	1931—32లో మొత్తము దిగుమతులవిలువలో నూటికెన్నివంతులు
14 రబ్బరు	2,8613	2,2228	1.79
15 మసాలావస్తువులు సుగంధద్రవ్యములు	2,9403	2,0822	1.76
16 ఓషధులు, ఔషధములు	2,0213	1,9111	1.65
17 ఉన్ని, ఉన్ని సరకులు	5,0187	1,6206	1.28
18 పండ్లు, కూరగాయలు	1,6839	1,3447	1.06
19 గాజు, గాజుసామాను	23749	12197	.97
20 ధాన్యములు, అపరములు, పిండి	107281	11761	.93
21 పొగాకు	27460	9434	.75
22 సబ్బులు	15810	8872	.70
23 చిత్రపురంగులు	14420	8753	.69
24 ఇంజనీరింగు సామానులు, గృహనిర్మాణ పరికరములు	12196	8378	.65
25 దుసులు	18299	8176	.57
26 ఉప్పు	14682	7179	.54

1928-29 కన్న 1931-32 లో భారతదేశములోనికి విదేశవస్తువుల దిగుమతులు తగ్గినమాట నిజమేగాని ఇవి భారతదేశ వస్తు ఉత్పత్తి హెచ్చినందువలన గాక ప్రపంచార్థిక దుస్థితి దేశదారిద్ర్యమువలనరాజకీయముల వలననై యున్నది. ఈ అవకాశము తీసికొని దేశ పరిశ్రమల నభివృద్ధిజేయుట దేశములోని కోటీశ్వరుల యొక్కయు [illegible]ల యొక్కయు ప్రభుత్వము యొక్కయు కర్తవ్యమైయున్నది.

* కెనడా దేశపు దిగుమతులు ఎగుమతులు.

భారతదేశమునందువలె ముడిసరకు లెగుమతిచేసి తయారువస్తువులు దిగుమతి చేయుటగాక కెనడాలోని ఎగుమతులు కెనడాలో తయారగు సరకులే. దిగుమతులు కెనడాలో తయారు కానట్టియు కెనడా ఉపయోగించునట్టియు సరకులు.

1931 లో మొత్తము దిగుమతుల విలువ: 906612695 (డాలర్లు)

ఎగుమతి దిగుమతుల స్వభావము.	అన్ని దేశములనుండి దిగుమతి నూటికెన్ని వంతులు ?	అన్ని దేశములకు ఎగుమతులు నూటికెన్ని వంతులు?
1 వ్యవసాయ సంబంధములగు సరకులు (రసాయనిక వస్తువులు, నార, కర్ర గాక) యితర కూరగాయ పదార్థములు	19.59	36.55
2 జంతు సంబంధవస్తువులు (నార రసాయినిక వస్తువులు గాక)	5.07	10.47
3 నార, నేతవస్తువులు, నూలు వగైరాలు	14.42	0.81
4 కఱ్ఱ,కర్రసామాను, కాగితములు	5.08	28.83
5 ఇనుము, ఇనుపసామానులు	21.50	4.87
6 ఇనుముకలియని లోహములు, లోహవస్తువులు	6.58	11 96
7 లోహసంబంధములుగాని, ఖనిజములు ఖనిజపు సరకులు (రసాయనికములుగాక)	16.94	2.64
8 రసాయినికములు, దానిదగ్గర సంబంధముగల పదార్థములు	3.93	1.60
9 వివిధములగు సరకులు	6.89	2.27
	100	100

* ఈ అంకెలు Canada Year Book లోనివి.

భారతదేశ వాణిజ్యము లాభకరమా?

మనదేశము మొత్తమువ్యాపార మధిమ గనుకను, మన దిగుమతుల కన్న ఎగుమతులు హెచ్చుగనుకను ఆ తేడాసొమ్ము భారతదేశమునకు లాభముగా ఎంచవచ్చునని విదేశీయుల వాదన. కాని ఇది నిజముకాదు.

1. మనము ఎగుమతి చేయు ముడిసరకులే అధికవిలువగల తయారు వస్తువులుగా చేయబడి మనకు అంటగట్టబడుచున్నందున ఆ తేడాక్రింద మనము ప్రకృతి సంపదకు జెందిన పదారము లిచ్చుకోవలసివచ్చుచున్నది. మనము సీమనుండి దిగుమతిచేయు మల్లుతాను ఖరీదులో మన మారుబేరగానికి వచ్చు స్వల్ప లాభముతప్ప తక్కిన సొమ్మయావత్తూ సీమమిల్లు వ్యాపారి మ్రింగుచున్నాడు.

భారతదేశ విదేశవస్త్రవ్యాపారమున

ఇంగ్లాండు వర్తకులు పొందు లాభము.

(ఇంగ్లాండుకు ఎగుమతిచేయు దూదిపైన)

దిగుమతి వర్తకునికి	నూటికి 3 వంతులు	భీమా ఏజంటుకు	నూటికి ½ వంతు
		బ్యాంకరుకు	,, 3 వంతులు
ఓడ ఏజంటుకు	,, 3 వంతులు	రవాణాదారునికి	,, 1 వంతు

(భారతదేశములో దిగుమతియగు వస్త్రముల పైన.)

తయారు చేయువానికి		ఎగుమతిదారునికి	నూటికి 4 వంతులు
వడుకు వానికి రంగులు వేయువానికి	నూటికి 5 వంతులు	ఓడ ఏజంటుకు	నూటికి 3 వంతులు
		భీమాఏజంటుకు	నూటికి ½ వంతు
చలువ చేయువానికి అద్దకము చేయువానికి	నూటికి 4 వంతులు	బ్యాంకరునకు	నూటికి 3 వంతులు
		దామాషా గవర్నమెంటు పన్ను	నూటికి 20 వంతులు
(Packer) ప్యాకుచేయు వానికి	నూటికి 1 వంతు	పోర్టుట్రస్టు చార్జిలు	నూటికి 1 వంతు
రవాణాదారునికి	నూటికి 1 వంతు	మొత్తము	నూటికి 53 వంతులు

మనము ఓడవారి కేవుక్రింద బ్యాంకి మారకముల క్రింద ప్రతిసాలున నెంతో మొత్తము చెల్లించవలసియున్నది. ఈ విలువ తేడాల మొత్తము నెల్ల మనము మన ముడివస్తువులతో చెల్లించుచున్నాము.

2. ఎగుమతి దిగుమతి లెక్కలుకూడా సరియైనవి కావు. లెక్కలలో దిగుమతుల విలువలో ఓడ కేవు కూడ చేరియున్నది. ఎగుమతుల విలువలో ఓడకేవు చేరలేదు. నూటికి నాలుగువంతు లిది యుండును. దామాషాగా సాలుకు దిగుమతులపైన 10 కోట్ల రూపాయిలు ఎగుమతులపైన 12 కోట్ల రూపాయిలు మనము చెల్లించినాము. అందువలన ఎగుమతులవిలువకు 12 కోట్లు చేర్చవలసియున్నది.

3. మన దేశమునుండి ప్రతిసాలున ప్రవహించిపోవు ధన ప్రవాహము చూచినచో వాణిజ్యలాభ మెంత హీనమో తెలియును.

1921-22 లో 1. ఇంగ్లీషు ప్రభుత్వము ప్రభుత్వరీత్యా మన వలన వసూలుచేసుకున్న మొత్తము (Home charges)	50 కోట్ల రూపాయలు
2. విదేశీయులు భారతదేశములో స్థాపించిన కంపెనీల పెట్టుబళ్ళపైన వడ్డీలు	60 ,,
3. విదేశీయ కంపెనీలకు మనము సరకు కొరకు ప్రయాణికుల కొరకు చెల్లించిన ఓడకేవు	41 కోట్ల 63 లక్షలు
4. మనము చెల్లించిన బ్యాంకింగు కమీషను	15 కోట్లు
5. విదేశీయ ఉద్యోగులు వ్యాపారులు మన దేశములో సంపాదించినలాభము	53 కోట్ల 23 లక్షలు.
	219 కోట్ల 86 లక్షలు.

ఇది ప్రొఫెసర్ షాగారు తమ ఆర్థికశాస్త్రములో వేసిన లెక్క. ఇటీవల సాలియానా ఇంగ్లాండు దేశమునకు మన దేశమునుండి పోవుచున్న

ధన ప్రవాహము 303 కోట్ల 90 లక్షల రూపాయలని అమెరికావారు అంచనా వేసియున్నారు.

1 ఉద్యోగుల జీతములు	62 కోట్ల 10 లక్షల రూ
2 విదేశ వ్యాపారము	61 కోట్ల 20 లక్షల ,,
3 నౌకా లాభములు	42 కోట్ల
4 (ఇన్సూరెన్సు) భీమావ్యాపారము	10 కోట్ల 50 లక్షలు ,,
5 బ్యాంకింగు కమీషను, మారకము	7 కోట్ల 50 లక్షల ,,
6 రైలురోడ్లు	12 కోట్ల 60 లక్షల ,,
	303 కోట్ల 90 లక్షల ,,

ఇట్టి స్థితిలో మన విదేశవ్యాపార లాభమును పేర్కొని చూపుట హాస్యాస్పదము.

దేశములో మనిషి 1 కి లెక్క జూచినచో విదేశ వ్యాపారము. *

(Special Trade in Merchandise only)

దేశము	1913 రూపాయలు	1921 రూపాయలు	1925 రూపాయలు
ఆస్ట్రేలియా	465	525	765
కెనడా	426	774	732
డెన్మార్కు	402	699	699
బ్రిటీషు దీవులు	378	759	624
బెల్జియం	627	636	576
ఫ్రాన్సు	222	390	315
జర్మనీ	222	144	240

* League of Nations Memorandom on Foreign Trade-Balances Vol. page 150.
డాలరుకు 3 రూపాయలు చొప్పున లెక్క గట్టబడినది.

తల 1కి మొత్తము వ్యాపారము దేశము	1913 రూపాయలు	1921 రూపాయలు	1925 రూపాయలు
అమెరికా సం॥ రాష్ట్రములు	129	189	237
జపాను	36	114	99
భరతఖండము	12.7	21.0	21.9
రష్యా	25.5	9.6	14.1

భీమా మొత్తము తల 1కి ఎన్ని రూపాయలు ?

అమెరికా	2520—0—0
కెనడా	1920—0—0
న్యూజిలాండు	1125—0—0
ఆస్ట్రేలియా	810—0—0
ఇంగ్లాండు	795—0—0
భారతదేశము	0—8—0

మన దిగుమతులు *

మొత్తము దిగుమతులలో ఆయా దేశములనుండి నూటికి ఎన్ని వంతుల చొ॥

దేశము.	1913-14	1918-19	1922-23	1927-28	1928-29	29-30
బ్రిటీషు దీవులు	64.1	45.5	60.2	47.7	44.7	42.8
జర్మని	6.9	...	5.1	6.1	6.3	6.6
జావా	5.8	6.6	5.5	5.9	6.5	5.7
జపాను	2.6	19.8	6.2	7.2	7.0	9.8
అమెరికా	2.6	9.5	5.7	8.2	7.1	7.3
బెల్జియం	2.3	.80	2.7	3.0	2.8	2.8
స్ట్రెయిట్సు సెటిల్మెంటు	1.9	3.3	1.9	2.3	2.0	2.6

* (ఇండియా ఇన్ 1932 అను ప్రభుత్వ నివేదికనుండి)

దిగుమతులు ఆయా దేశములనుండి నూటి కెన్నివంతులు.

దేశము	1913-14	1918-19	1922-23	1927-28	1928-29	1929-30
ఆస్ట్రియాహంగెరీ	2.3	...	.1	.5	.6	.8
పెరియా, అరేబియా ఆశియాలో టర్కీ	1.5	...	...	1.8	1.9	2.1
ఫ్రాన్సు	1.5	1.1	.8	1.7	1.9	1.9
మారిషస్	1.4	1.5	.4	..	...	...
ఇటలీ	1.2	.5	.9	2.7	2.9	2.8
చైనా	.9	1.4	1.2	1.8	1.7	1.7
నెదర్లాండ్సు	.8	.1	.9	1.9	1.9	1.8
ఆస్ట్రేలియా	.5	1.3	.4	.8	3.8	2.3
హాంగ్ కాంగ్	.5	1.0	.6	.5	.3	.3
సింహళము	.4	1.7	.6	.8	.8	.7
స్విజర్లాండు	.3	...	...	1.1	1.0	.9
తూర్పుఆఫ్రికా, జాంజిబార్	.3	...	...	1.0	1.1	1.4

మన ఎగుమతులు ఆయా దేశములకు నూటి కెన్నివంతులు ?

దేశము	1913-14	1918-19	1922-23	1927-28	1928-29	1929-30
బ్రిటీషుదీవులు	23 4	29.2	22.0	25.0	21.4	21.9
జర్మనీ	10.6	...	7.5	9.9	9.6	8.3
జపాను	9.2	12.1	13.4	8.9	10.2	10.2
అమెరికా	8.9	13,8	11.5	11.1	11.8	11.6
ఫ్రాన్సు	7.1	3.6	5.1	4.9	5.3	5.3
బెల్జియం	9.4	.004	3.8	3.3	4.0	3.8
ఆస్ట్రియా హంగెరీ	4.0	.06	.4	.1	...	...

దేశము	1913-14	1918-19	1922-23	1927-28	1928-29	1929-30
సింహళము	3.7	4.2	4.1	4.8	4.2	4.2
పెర్షియా, అరేబియా ఆశియాలోని టర్కీ	3.2	4.0	3.4	2.5	2.1	2.1
ఇటలీ	3.2	2.2	2.2	3.9	4.5	3.6
హాంగ్ కాంగ్	3.2	2.9	2.5	.7	.7	1.0
స్ట్రెయిట్సు సెటిల్మెంట్సు	2.8	1.1	4.6	2.8	2.4	2.5
చైనా	2.3	.03	...	1.4	2.8	4.1
నెదర్లాండ్సు	1.8	2.6	1.3	2.4	2.0	...
ఆస్ట్రేలియా	1.6	...	1.8	2.0	2.2	1.8
రష్యా	1.0	...	.003	.1	.1	.1
స్పెయిను	.8	...	...	1.1	1.2	...
జావా	.8	1.4	1.0	.7	1.1	1.3
కెన్యా జాంజిబార్	1.0	...	...	.6	.5	...

మన దిగుమతి ఎగుమతుల స్వభావము. *

సరకులు	1918 ఐదోసాలం యుద్ధానంతరపు దామాషా. దిగుమతి	ఎగుమతి	1927—28 దిగుమతి	ఎగుమతి	1928—29 దిగుమతి	ఎగుమతి
	(కోట్లరూపాయలు)					
1 పరిశ్రమవలన తయారైన వస్తువులు. కొంతభాగము తయారు కాబడిన వస్తువులు.	192.6	77.9	182.6	87.6	180.3	89.6

* Review of the Trade of India 1928-29.

సరకులు	1918 ఇంగ్లీషు సం. గ్రామానంతరపు దా॥ షా. దిగుమతి	ఎగుమతి	1927—28 దిగుమతి	ఎగుమతి	1928—29 దిగుమతి	ఎగుమతి
			(కోట్లరూపాయలు)			
2 పంట దినుసులుముడి పదార్థములు, తయారు చేయబడని సరకులు.	19.0	145.9	25.6	144.3	22.6	170.2
3 ఆహారములు, పానీయములు, పొగాకు.	37.8	60.0	37.2	83.9	46.0	67.3
4 జీవజంతువ్రులు	.2	.3	.4	.4	.4	.4
5 తపాలా సంబంధపు వస్తువులు.	4.4	2.5	4.0	2.9	4.0	2.6
మొత్తము రు॥లు	264.0	286.3	249.8	319.1	253.3	330.1

మన దేశములోనికి విదేశవస్త్రముల దిగుమతి. *

(ఆయాదేశములనుండి నూటి కెన్నివంతులు?)

దేశము	1913–14	1922–23	1927–28	1928–29	1929–30	1930–31	1931–32
బ్రిటీషు దీవులు	97.1	91.2	78.2	75.2	65.0	58.8	49.0
జపాను	.3	6.8	16.4	18.4	29.3	36.1	43.0

* Indian Year Book 1933.

విదేశవస్త్రముల దిగుమతి

దేశము	1933-34	1922-23	1927-28	1928-29	1929-30	1930-31	1931-32
అమెరికా సం॥	(నూటి కెన్నివంతులు)						
రాష్ట్రము	.3	.5	1.4	1.5	1.7	1.0	2.5
నెదర్లాండ్సు	.8	.8	1.0	1.0	1.1	1.5	.9
ఇతరదేశములు	1.5	.7	3.0	3.9	2.9	2.6	3.4
మొత్తము దిగుమతి							
లక్షలు రూ॥లు	6630	6777	6516	6324	5939	2525	1915

1899 మొదలు **1928** వరకు వేయబడిన లెక్క ప్రకారము దేశములో సాలుకు మనుష్యునికి కావలసినగుడ్డ **13** గజములని తేలినది. దీనిలో $8\frac{2}{3}$ గజములు మనదేశములోని మిల్లులు తయారు చేయుచున్నవి. $4\frac{1}{3}$ గజములు మాత్రము కొరత. 35 కోట్ల ప్రజలకు కలిసి $151\frac{2}{3}$ కోట్లగజములు కావలెను. ఈ కొరతవడినబట్టను సాలియానా మనము విదేశములనుండి దిగుమతిచేయుచుంటిమి. **1918** మొదలు **1928** వరకు వస్త్రములకొరకు **667** కోట్ల రూపాయిలు విదేశముల కిచ్చుకొంటిమి. అనగా సాలుకు 66 కోట్లు. ఇటీవల కొన్ని కారణములవలన నీదిగుమతులు తగ్గినవి. ఈ నాలుగేండ్లలో **167** కోట్ల **6** లక్షల రూపాయిల బట్టలనే కొంటిమిగాని ఈ ధనప్రవాహ మరికట్టబడలేదు. రోజుకు ఒక అణా ఏడుపైసల దామాషా ఆదాయముతో దారిద్ర్యమున మునిగిన ప్రజలకు తీరికవేళల పనిచేసి బ్రతుకుటకు జీవనాధారమును చూపి రక్షించుటకు వడుకునూలు ఖద్దరు పరిశ్రమను గాంధిమహాత్ముడు పునరుద్ధరించినాడు. నిజముగా 35 కోట్ల జనులుగల భారతదేశమున కొందరైనను రోజుకు కొన్నిగంటలు రాటము త్రిప్పినచో **151** కోట్ల గజముల బట్ట తయారుచేయుట యొకకష్టమైన పనికాదు. ఏది యెట్లున్నను దారిద్ర్యమున మునిగియున్న రైతుల కీగృహపరిశ్రమ వెన్నిధిగా నున్నది. ఈ పరిశ్రమ నభివృద్ధిచేయుట భారతదేశ క్షేమముగోరువారెల్లరియొక్క విధియైయున్నది.

భారత దేశములో విదేశీయుల పెట్టుబళ్లు.

విదేశీయ కంపెనీల స్వభావము.	1914 లో ఎన్ని కంపెనీలు.	చెల్లింపబడిన మూలధనము (Paid up) పౌనులు.	1928-29లో ఎన్ని కంపెనీలు	చెల్లింపబడిన మూలధనము (Paid up) పౌనులు.
1 బ్యాంకింగు కంపెనీలు (అప్పులిచ్చునట్టివి)	13	24551108	26	78557208
2 భీమా కంపెనీలు	89	28065738	134	60319480
3 నౌకావ్యాపారము	12	15001865	16	39300525
4 రైళ్లు, ట్రాములు	18	80811915	21	32959066
5 ఇతర రవాణాపద్ధతులు (Transit, Transport)...		...	9	1273787
6 సరకుల తయారు, వ్యాపారం	113	114254338	329	283619982
7 తేయాకు	166	17573284	179	25958818
8 ఇతరతోటల కంపెనీలు	22	1165844	28	3257695
9 బొగ్గుగనుల కంపెనీలు	6	139134	4	150000
10 బంగారు ,,	3	389830	1	90461
11 ఇతరగనులు, క్వారీలు	13	5030999	30	81058361
12 నూలు మిల్లులు	3	400006	5	203000
13 జనుపనార	9	2428894	5	2752400
14 ప్రత్తి, జిన్నింగు, బేలింగు వగైరా	1	100000	2	150000
15 ఎస్టేటు, భూమి, కట్టడము...		...	6	347740

* Statistical Abstract for British India. (Jathar and Beri.)

భారతదేశములోని విదేశీయుల పెట్టుబళ్లు (contd.)

కంపెనీల స్వభావము.	1914 లో ఎన్నికంపెనీలు.	చెల్లింపబడిన మూలధనము (Paid up) పౌనులు.	1928-29లో ఎన్ని కంపెనీలు.	చెల్లింపబడిన మూలధనము (Paid up) పౌనులు.
16 పంచదార, బెల్లము	2	306656	1	280000
17 ఇతర కంపెనీలు	9	554451	26	5488167
బ్రిటీషురాజ్యములో మొత్తము కంపెనీలు	479	290773871	822	610766690
సంస్థానములలో మొత్తము కంపెనీలు	38	7627326	45	18000636
యావద్భారతములో	517	298401197	867	628767326
అనగా (రూపాయలలో)		రు 4476017955		రు 9431509890

భరతఖండములో రిజిస్టరు కాబడిన జాయింటు స్టాకుకంపెనీలు (బ్రిటీషురాజ్యము, సంస్థానములు కలిపి)

	మొత్తము సంఖ్య	మూలధనము (Paid up)	రూపాయిలు
1914-15	2545	807881572 పౌనులు	12118023580
1928-29	6330	2793681281 ,,	41905219215

రైలుదారి.

(1926 అంచనా). *

దేశము.	సర్కారు రైల్వే (మైళ్ళు)	మొత్తము రైల్వే (మైళ్ళు)	100 చ॥ మై॥ దేశములో రైలుదారి మైళ్ళు	ప్రతి రైల్వే మైలుకు జనసంఖ్య	సరాసరి జనసంఖ్యకు రైలు (మైళ్ళు)
అమెరికా సంయుక్త రాష్ట్రములు	...	249398	8.42	469	23.6
కెనడా	20596	40351	1.0	222	45.6
భారతదేశము	27264	38579	2.2	7894	1.6
రష్యా (ఐరోపా లోని భాగము)	24509	35528	1.5	3709	...
ఆస్ట్రేలియా, న్యూజిలాండు	28277	28748	0.9	238	47.1
ఆర్జెంటినా	3985	23429	2.0	376	...
దక్షిణాఫ్రికా సమితి	11478	12481	2.4	605	17.0

* ఈ అంకెలు "Royal Commission on Agriculture"లోనివి. చివర కాలములోని అంకెలు 'ఎన్సైక్లోపీడియా బ్రిటానికా' లోనివి. భారతదేశములో 1931 జనాభాప్రకారము జనసంఖ్య 35 కోట్లయినందున ఈఅంకెలు అదామాషాను మార్చుకొనవలెను. విస్తీరమునుబట్టియు జనసంఖ్యనుబట్టియు భారతదేశమునకు రైలుదారి చాల తక్కువగా నున్నది.

రైల్వే కంపెనీలు విదేశవ్యాపారమున కనుగుణముగా రేవుపట్టణములకు పంపు సరకులపైన తక్కువచార్జీచేయుచు దేశములోని వ్యాపారపు సరకులపైన హెచ్చుచార్జీ చేయుచున్నారు.

రోడ్లు.

(భారతదేశము) రోడ్లు	మద్రాసు వగైరా 9 పెద్దపరగణాలు		అమెరికా సంయుక్తరాష్ట్రములు	
చ॥ మైలుకు జనసంఖ్య ఒక్కొడి	240		3.5	
	100 చ॥ మైళ్లకు	లక్ష ప్రజకు	100 చ॥ మైళ్లకు	లక్ష ప్రజకు
అన్నిరకములరోడ్లు (మైళ్లు)	20.18	84	80.00	2550
కంకరరోడ్లు ,,	5.38	22	12,05	383
కంకరవేయబడిన రోడ్లు నూటికెన్నివంతులు?	26.5		15.0	

భారతదేశమున 1920 నాటికి 20523800 మైళ్లు రోడ్లు కలవుగాని దీనిలో సైన్యముయొక్క రాకపోకలకు పనికివచ్చునట్టి 560200 మైళ్లకు మాత్రమే కంకర వేయబడినది. తక్కినవి మట్టి డొంకలే!

భారతదేశ ప్రభుత్వ వ్యయప్రణాళిక.
1927-28 లెక్కలు నికరవ్యయములు

(కేంద్రరాష్ట్రీయ వ్యయములుకలిపి)

వ్యయముతబ్సీలు:	రూపాయిలు.	నూటికెన్ని వంతులు?	1925-26 లోనూటికెన్నివంతులు?
ఋణతీర్మానము	18,4949736	13.8	15.2
సైన్యము	54,7945581	39.4	39.5
సివిలు పరిపాలన *	58,3091611	41.9	39.2
వివిధములు	75,507985	5.4	6.1
మొత్తము	1391494913	100	100

* 1927-28 సివిలు పరిపాలనలోని తబ్సీలు:—

వ్యయము	లక్షల రూపాయలు	నూటికెన్ని వంతులు	1925-26 లో నూటికెన్ని వంతులు
సామాన్య పరిపాలన	రు 12,90 లక్షలు	9.27	8. 9
లెక్క తనిఖీ	88	0.63	.58
న్యాయశాఖ	4,76	3.42	3. 31
జెయిళ్లు	2,11	1.52	1. 38
పోలీసు	11,80	8.48	8. 2
రేవులు	24	0.17	.21
మతశాఖ	32	0.23	.22
రాజకీయశాఖ	1,58	1.14	2.4
సరిహద్దు రక్షణ (Watch & ward)	2,50	1.80	...
శాస్త్రశాఖ	99	0.72	. 6
విద్య	11,88	8.54	7. 6
వైద్యము	353	2.54	2.28
ఆరోగ్యము	1,72	1.23	1.28
వ్యవసాయము	2,09	1.50	1.24
పరిశ్రమలు	67	0.48	.92
వాయుశాఖ, వివిధములు	30	0.21	.11
ఇండియన్ స్టోర్సు	3	0.02	...
	5830	41.90	39.20

* ఈ అంకెలు ప్రొఫెసర్ జె. సీ. కుమారప్పగారు గుణించినవి.

భారతదేశ కేంద్రరాష్ట్రీయ వ్యయము 1929–30
(ప్రభుత్వ అంచనా)

మొత్తము ఆదాయము: 176 కోట్ల 47 లక్షల రూపాయలు.

ఆదాయము తబ్సీలు	నూటికి ఎన్ని రూపాయలు?	వ్యయము తబ్సీలు.	ఆయా వ్యయములు నూటికి ఎన్ని రూపాయలు?
సుంకములవల్ల	23	* సైనికుల జీతముల కొరకు	26
రైళ్లు	16	రైళ్ళు	14
భూమిపన్ను	15	పోలీసు, జైళ్లు, న్యాయశాఖ	10
అబ్కారీ	9	ఋణ వ్యయములు	9
ఆదాయపు పన్ను	7	సామాన్య పరిపాలన	6
స్టాంపులు	6	సివిలు కార్యములు	6
ఉప్పు	3	విద్య	6
నీటిపారుదల	4	నీటిపారుదలకు	3
అడవులు	2	ఉపకార వేతనములు	3
వడ్డీలు	3	భూమిపన్నుల వసూలు	2
సైనికశాఖ ఆదాయము	2	వైద్యము	2
వివిధములు	10	వ్యవసాయము	1
		అడవులు	1
	100	ప్రజారోగ్యము	1
		వాచ్ & వార్డు (పోలీసు)	1
		ఇతర వ్యయములు	9
			100

* ఈ అంచనాలో అన్నివిధములైన సైనిక వ్యయములు చేరలేదు. అన్నియు కలిపినచో నూటికి 40 వంతు లుండును. దీనిని కుమారప్పగారి అంచనాతో పోల్చి చూడుడు.

1925-26 సంవత్సరపు అమెరికా సంయుక్త రాష్ట్రముల కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వముల నికరవ్యయపట్టిక.

	వ్యయము.	మొత్తముఆదాయములో నూటికి ఎన్ని వంతులు.
ఋణముల వడ్డీలు వగైరాలు	**2432000000**	**22.3**
రక్షణ(సైన్యము పోలీసు)	**2085000000**	**18.7**
కేంద్ర ప్రభుత్వము	**867000000**	**7.8**
విద్య	**2167000000**	**19.5**
రాజబాటలు, రాకపోక మార్గములు	**1568000000**	**14.1**
సాంఘిక క్షేమము	**1020000000**	**9.1**
ప్రజోపయోగకర విషయములు	**583000000**	**5.2**
ఆర్థికాభివృద్ధి	**207000000**	**1.9**
వివిధములు	**155000000**	**1.4**
మొత్తము.	**11134000000**	**100.0**

ఇట్లు అమెరికాలో ఋణము సైన్యము పరిపాలనములకొరకు నూటికి **48.8** వంతు వ్యయముచేసి తక్కినది ప్రజల క్షేమముకొరకు వ్యయము చేయుచుండగ నీ సంవత్సరములో భరతఖండమున **93.7%** వంతులు ఋణము సైన్యము పరిపాలనముకొరకు వ్యయముచేయబడి తక్కిన **6.3%** వంతులు మాత్రము ప్రజల విద్యకొఱకు ఆరోగ్యముకొఱకు క్షేమముకొఱకు నుపయోగింపబడుచున్నది.

(* కుమారప్పగారి ఆంగ్లగ్రంథమునుండి)

1927 సం॥ సోవియటు రష్యా వ్యయపట్టిక.

ఆదాయము : 496 కోట్ల 80 లక్షల రూబుల్సు

వ్యయము తబ్సీలు.

సివిలు పరిపాలన	69 కోట్ల 76 లక్షల రూబుల్సు
సైన్యము నౌకాదళము	69 కోట్ల 25 ,,
రవాణా (Transport)	169 కోట్ల 52 ,,
తపాలా, తంతి	15 కోట్ల 90 ,,
స్థానికప్రభుత్వములకు సహాయములు	44 కోట్ల 24 ,,
ప్రభుత్వఋణములు, సబ్సిడీలు. ఫండ్లు	31 కోట్ల 52 ,,
వ్యవసాయము, నీటిపారుదల, వ్యాపారము, సహకారము	20 కోట్ల 69 ,,
ధాన్యపు ఫండ్లు (Funds)	1 కోటి రూబుల్సు
ఎగుమతికి సహాయములు	3 కోట్లు ,,
పరిశ్రమలకు	5 కోట్లు ,,
విద్యుచ్ఛక్తి పనులు	88 కోట్లు ,,
సాంఘికపరపతి, గృహసౌకర్యములు	16 కోట్ల 40 లక్షలు
మొత్తము	490 కోట్ల 32 లక్షల రూబుల్సు

‡ (1931) సోవియటు రష్యా ప్రజాస్వామిక వ్యయవిధానము. పౌనులు

సైనికవ్యయము	139000000
విద్య	101400000

* ఒకరూబులు విలువ రమారమి రు 1-9-3.

ఈపై అంకెలు చూచినచో రష్యాదేశ ప్రభుత్వము దేశాభివృద్ధి కొరకు ప్రజల ఆర్థికక్షేమముకొరకు ఎన్నివిధములుగా తోడ్పడుచున్నదో తెలియగలదు.

‡ Figures from the Report of The Anglo-Russian Parliamentar Committee, London.

	పౌనులు
ఆరోగ్యము, పారిశ్రామిక సంరక్షణ	13500000
సాంఘికభీమా	3500000
ప్రభుత్వభీమా	2000000
రోడ్లు రాకపోకలు, తంతిమార్గములు	70600000
పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, వ్యవసాయము	845200000
వర్తకము, ఎగుమతి, ప్రజల వాయువిమానములు	618600000
రిజర్వునిధులు రాష్ట్రీయకోశములు సామాన్యపరిపాలనవ్యయము	377600000
మొత్తము	2177400000

1931-32 సంవత్సరములో ఐరిషు ఫ్రీస్టేటువారి ఆదాయ వ్యయముల అంచనా

మొత్తము ఆదాయము 25425000 పౌనులు

(కొన్ని వివరములు)

సుంకములు	8173000	అధికలాభపుపన్ను (Excess Profits Tax)	80000
ఆబ్కారీ	6156000	కంపెనీలలాభం పన్ను	250000
వారసత్వపుపన్నులు	1231000	మోటారుబళ్ల పన్ను	900000
రాబడిపన్ను, అధికపన్ను (Super Tax)	4035000	తపాలా	1831000

మొత్తము వ్యయము 25408150 పౌనులు

కొన్ని ముఖ్యవివరములు. పౌనులు

ఋణతీర్మానము		
అసలు (Sinking Fund)	697360	2070027
వడ్డీ	1372667	
స్థానికపన్నుల గ్రాంట్లు		2407773

ఐరిషు ఫ్రీస్టేటు వ్యయము	పౌనులు
(రక్షణ) సైన్యము	1637480
పోలీసు	1609426
విద్య	4646946
వృద్ధుల కుపకారవేతనములు	2756500
తపాలాఖర్చులు	2201775
భూములు, వ్యవసాయము	1113467

(ఈ ప్రభుత్వ వ్యయములో ఆదాయము నివ్వగల వివిధపనులు కలవు.)

(Figures from Whitaker's Almanack.)

షరా:—ఐరిషు ఫ్రీస్టేటు ప్రభుత్వము ఆదాయముకొఱకు విధించు పన్నుల పద్ధతి ప్రజలను బాధింపనట్లుగాను వ్యయపద్ధతి ప్రజల యోగక్షేమములకు తోడ్పడునదిగను నున్నది. తక్కిన అధినివేశరాజ్యములందు నిట్లే యున్నది. భారతదేశ ఆదాయవ్యయవిధాన మిందుకు భిన్నముగ నుండుటను ఆయా యంకెలను వీనితో పోల్చిచూచిన తెలియగలదు.

దేశాభివృద్ధి కత్యంతావశ్యకములగు విద్య, ప్రజల ఆరోగ్యము, పరిశ్రమలు, వ్యవసాయములకొరకు భారతదేశరాష్ట్రీయ ప్రభుత్వములు చేయువ్యయము. 1928—29 లెక్కలు.

రాష్ట్రము	మొత్తముఖర్చు * (రూపాయలు)	తల 1 కి ఎంత? (రూపాయలు)
మద్రాసు	4 కోట్ల 25 లక్షలు	1
బొంబాయి	3 కోట్ల 7 లక్షలు	1 59/100 రూపాయలో వంతులు
వంగరాష్ట్రము	2 కోట్ల 73 లక్షలు	29/50 ,,

* Life and Experiences of a Bengali Chemist. Sir P.C. Ray.

రాష్ట్రము	మొత్తము ఖర్చు (రూపాయలు)	తల 1 కి ఎంత ? (రూపాయలలో వంతులు)
సంయుక్తపరగణాలు	2 కోట్ల 98 లక్షలు	13/20 ,,
పంజాబు	2 కోట్ల 90 లక్షలు	$1\frac{2}{5}$,,
బీహారు & ఒరిస్సా	ఒకకోటి 47 లక్షలు	21/50 ,,
మధ్యరాష్ట్రము	ఒకకోటి 8 లక్షలు	77/100 ,,
అస్సాము	58 లక్షలు	19/25 ,,

భారతదేశములో పన్నులభారము.

(పురుషోత్తమదాస్ ఠాకూర్దాస్‌గారి అంచనా.)

		రు. అ. పై.
1871	లో తల 1 కి పన్ను	1—13— 9
1881	,,	2— 2— 3
1901	,,	2— 6— 6
1911	,,	2—11— 3
1913	,,	2—14— 5
1922	,,	6— 1— 8
	(ప్రభుత్వ అంచనా)	
1921-22	,,	5— 1— 1
1925-26	,,	5—10— 9
1927-28	,,	5—10—10

ఇతరదేశములతో పోల్చినచో నిది తక్కువగా కనబడినను దామాషా ఆదాయమునుబట్టి యధికమే. తక్కిన దేశములలోవలె గాక మన దేశములో ధనికులకన్న బీదవారే నూటికి నలుబదివంతు లధికపన్ను భరించుచున్నట్లు షా ఖంబటాగార్లు తేల్చినారు. దీనికి కారణము బీదలను బాధించు భూమి పన్ను ఉప్పుపన్ను అధికముగా నుండుట. ఇతరదేశములలో ఆదాయపు పన్ను, సుంకములు, అధికములు.

దేశము	1913—14 సాలుకు తల 1కి పన్ను పౌ. షి. పె.	1925—26 సాలుకు తల 1కి పన్ను పౌ. షి. పె.
ఆస్ట్రేలియా	3— 8— 1	12—19— 9
కెనడా	3— 8— 3	6—19— 4
ఫ్రాన్సు	3— 7— 0	8— 5—10
జర్మనీ	1—10— 8	5— 6— 5
ఇటలీ	2— 2— 8	3— 8— 9
న్యూజిలాండు	6— 3— 0	12— 7—11
దక్షిణాఫ్రికా	6—15— 4	11—17— 2
బ్రిటీషు దీవులు	3—11— 4	15— 2— 8
అమెరికా సం॥ రాష్ట్రము	1— 7—11	6— 1—11

* పన్నుల భారము.

(1923—24 లెక్క)

ప్రభుత్వపు ఆదాయము పద్దు:	ధనికులపైన	బీదలపైన (కోట్లరూపాయలు)
సుంకములు	20	21
భూమిపన్ను, నీటితీరువ	20½	21½
ఆదాయముపన్ను	20	...
అబ్కారీ పన్ను	...	20
ఉప్పు పన్ను	1¼	7½
అడవులు, రిజిస్ట్రేషను	2	5
స్టాంపులు	6½	6½
రైళ్లు	33	60
తపాలా ఆఫీసు	5	5½
మునిసిపలు పన్నులు	3	10
జిల్లాబోర్డు ,,	...	10
మొత్తము కోట్ల రూ॥ లు.	111¼	167

ఇట్లు ధనికులకన్న బీదలు 56¾ కోట్ల రూపాయలు అధికపు పన్ను భరించుచున్నారు. * Sixty Years of Indian Finance [2nd Edition]

పన్నుల పద్ధతి.

1928—29 లో మనదేశమునందలి పన్నులను, ఇంగ్లాండు జపానులలో విధించబడిన పన్నులను జూచినచో ఆయా విధానములలోని తారతమ్యము కనబడును.

	భరతఖండము	ఇంగ్లాండు	జపాను
1 ఆదాయపు పన్ను (ఇన్‌కంటాక్సు)	12.5	43.77	32.9
2 వారసత్వముల పైపన్ను (మరణముల పన్ను)	(లేదు)	14.9	(లేదు)
3 భూమిపన్ను	25.3	.13	8.1
4 సుంకములు	41.0	20.7	16.9
5 ఆబ్కారి	13.9	20.5	42.1
6 నల్లమందు	2.4	(లేదు)	(లేదు)
7 ఉప్పు	4.9	(లేదు)	(లేదు)
పన్నుల విధానపు మొత్తము.	100	100	100

వివిధ దేశముల జనాభా — సహకారసభ్యులు.

దేశము	విస్తీర్ణము చ॥ మైళ్లు	జనసంఖ్య	1927-28 సం॥ అంచనా జనసంఖ్యలో ఎంతమంది కొక్క సహకార సభ్యుడుండును ?
1 బెల్జియం	32175	6678527	26
2 జెకోస్లావకియా	54877	14726158	21
3 డెన్మార్కు	15042	3500000	4
4 ఫిన్లాండు	149926	3634047	6
5 ఫ్రాన్సు	207076	40745874	17
6 జర్మని	182200	62592575	22

దేశము	విస్తీర్ణము చ॥ మైళ్లు	జనసంఖ్య	1927-28 సం॥ అంచనా జనసంఖ్యలో ఎంతమంది కొక్కొక్క సహకార సభ్యుడుండును ?
7 ఇంగ్లాండు	50327	37354917	8 (ఇంగ్లాండు, వేల్సు, స్కాట్లాండు)
వేల్సు	8016	2593014	
స్కాట్లాండు	30405	4842554	
8 హాలెండు	12761	7938114	41
9 నార్వే	124964	2809564	27
10 స్వీడెన్	173157	6141571	14
11 స్విజర్లాండు	15976	4066400	10
12 సోవియట్ రష్యా	8241673	14 కోట్ల 70 లక్షలు	3
13 భారతదేశము	1805332	352986876	70

ఈఅంకెలలో మొదటి 12 దేశములయొక్క చివరకాలములోని అంకెలు "Economic Advance of British Co-operation" అను గ్రంథము లోనివి. అంతర్జాతీయ సమ్మేళనము (International Co-operative Alliance.) లో స్వీకృతశాఖ సంఘములుగా జేరిన అన్ని రకముల సంఘముల యొక్క సభ్యుల సంఖ్యపైననే ఈ లెక్కలు గుణింపబడినవి. ఇందు వినియోగక సంఘము లధికముగా నున్నవి.

చిల్లర సంఘములు — టోకు సంఘములు.*

(1929 లెక్కలు.)

దేశము	చిల్లర సంఘముల సంఖ్య	చిల్లర సంఘ సభ్యుల సంఖ్య	చిల్లర సంఘముల సిబ్బంది	చిల్లరసంఘపు అమ్మకములు (పౌనులు)	టోకుసంఘపు అమ్మకము (పౌనులు)
ఆస్ట్రియా	117	259932	4263	4650578	2754164
బెల్జియం	56	300031	6087	424012	1325566

---

* Economic Advance of British Co-operation.

దేశము	చిల్లర సంఘముల సంఖ్య	చిల్లర సంఘ సభ్యుల సంఖ్య	చిల్లర సంఘముల సిబ్బంది	చిల్లరసంఘపు అమ్మకములు (పౌనులు)	టోకుసంఘపు అమ్మకము (పౌనులు)
ఫిన్లాండు	537	456573	13022	16867393	9440201
ఫ్రాన్సు	1323	1438019	...	20263104	5732438
జర్మని	991	2859516	55597	57527571	24520259
ఇంగ్లాండు, వేల్సు స్కాట్లాండు (Great Britain)	1110	6168994	175666	216967099	107629462
స్వీడన్	864	421618	10040	18147235	7792408
స్విజర్లాండు	568	394794	7882	12030913	6432741
రష్యా	24561	38428600	447625	935845666	(పోల్పు వీలు లేదు)

* ఇతర దేశ సహకార బ్యాంకులు.

	1929 లో బ్యాంకు వ్యాపారపు మొత్తం (టర్నోవరు) పౌనులు		బ్యాంకులు యివ్వవలసిన ఋణము (పౌనులు)
ఆస్ట్రియా	45493493		1699306
బెల్జియం	11352575		1412688
ఫిన్లాండు	80161018		4386300
ఫ్రాన్సు	145008775	(రెండు బ్యాంకులు)	2528231
జర్మని	330255337		7256584
ఇంగ్లాండు, స్కాట్లాండు, వేల్సు	725126394	(కో-ఆపరేటివు హోల్ సేల్ సొసైటీ) బ్యాంకింగ్ శాఖ	43643049
స్విజర్లాండు	112910539		7365372
రష్యా	5218235410		55053911

* సహకార భీమా.

1929

వ్యక్తుల పట్టాలయొక్కయు సమష్టి పట్టాలయొక్కయు ప్రీమియముల ఆదాయము. పౌనులు

బెల్జియం	(సహకార భీమాసంఘము)	150684
ఫిన్లాండు	(6 సంఘములు)	304926
ఫ్రాన్సు		59500
జర్మనీ	(రెండుసంఘములు)	2091356
ఇంగ్లాండు, స్కాట్లాండు, వేల్సు		4396871
స్వీడన్	(రెండుసంఘములు)	587739
స్విజర్లాండు		137201
రష్యా		861522

భారత దేశ సహకారాభివృద్ధి.

	సంఘముల మొత్తము సంఖ్య	మొత్తము ♦ (వర్కింగుకాపిటల్) వ్యక్తిసభ్యుల సంఖ్య	వ్యాపారపెట్టుబడి (రూపాయిలు)
నాలుగేండ్ల దామాషా			
1906—10	1926	161910	6812000
1910—15	11786	548253	54842000
1915—20	28477	1128961	151847000
1920—25	57707	2154607	363626000
1925—30	93936	3688841	748913000
1931	106166	4308262	919122000

* (Economic Advance of British Co-operation)

♦ అనగా షేరుధనము, అప్పులు, ధరావతులు, సెక్యూరిటీలు, రిజర్వు నిధులు, ఇతరఫండ్లు కలిసిన వ్యాపారపెట్టుబడి.

సహకార సభ్యులు.
(1930—31).

రాష్ట్రము	వ్యవసాయ సంఘముల సభ్యులు	ప్రాథమిక సంఘముల సభ్యులు	1000 మంది జన సంఖ్య కెంతమంది సభ్యులు
మదారాసు	714925	979745	21.0
బొంబాయి	339459	572669	26.1
బంగాళము	535285	760812	15.2
బీహారు ఒరిస్సా	227554	254462	6.7
సంయుక్త పరగణాలు	119558	147736	3.1
పంజాబు	569296	679616	28.8
బర్మా	58396	85741	6.5
మధ్యపరగణాలు,బీరారు	60305	76618	4.9
అస్సాము	55315	69569	8.1
పశ్చిమోత్తరపరగణా	5923	7722	3.2
కూరు	11589	14037	70.2
అజ్మీరు, మీవారు	12114	18608	31.0
హైదరాబాదు (బ్రిటీషువశము)	...	6173	61.7
ఢిల్లీ	5423	7795	13.0
మొత్తము	2710037	3681300	13.7

సంస్థానములు.

మైసూరు	70105	134428	20.4
బరోడా	25208	37321	15.5
హైదరాబాదు	37208	53120	3.7
భోపాలు	20159	20611	29.4
గ్వాలియరు	69420	70307	20.1
ఇందూరు	8665	13366	10.3

సంస్థానములు	వ్యవసాయ సంఘముల సభ్యులు	ప్రాథమిక సంఘముల సభ్యులు	1000 మంది జన సంఖ్య కెంతమంది సభ్యులు
కాశ్మీరము	47262	54222	15.1
తిరువాన్కూరు	165598	219259	43.0
కొచ్చిను	12263	24328	20.3
మొత్తము	455888	626962	16.2
* యావద్భారతము	3165925	4808202	14.0

పరపతీతరకృషి సంబంధసంఘములు
1930-31.

పరగణా	క్రయవిక్రయ సంఘములు	ఉత్పత్తి సంఘములు	ఉత్పత్తి విక్రయముల సంఘములు	ఇతరసహకారపద్ధతుల సంఘములు	మొత్తము సంఘముల సంఖ్య
మద్రాసు	106	...	23	382	511
బొంబాయి	44	16	74	105	239
బంగాళము	95	929	267	44	1335
బీహారుఒరిస్సా	3	3	2	5	13
సంయుక్త పరగణాలు	...	...	31	219	250
పంజాబు	18	172	954	88	1232
మధ్యపరగణాలు, బీరారు	30	4	8	...	42
బర్మా	12	5	15	...	32
మైసూరు	49	1	18	62	130
బరోడా	21	21	35	35	112
ఇతరచోట్లు	...	3	4	14	21
మొత్తము	378	1154	1431	954	3917

* పై అంకెలన్నియు Indian Year Book 1933 లోనివి.

1930—31 సహకార సంఘములతఖ్సీలు. *

(బ్రిటీషు పరగణాలు)

పరగణాలు	మొత్తము జనసంఖ్య (లక్షలలో)	కేంద్ర సంఘములు	[illegible]	వ్యవసాయ సంఘములు	వ్యవసాయేతర సంఘములు	మొత్తము సంఘముల సంఖ్య	లక్షమంది జనసంఖ్యకు ఎన్ని సంఘములు
బొంబాయి	219	20	108	4890	878	5896	26.9
పంజాబు	236	120	...	17541	3037	20698	87.7
సంయుక్త పరగణాలు	484	69	3	5260	291	5623	11.6
బీహారు, ఒరిస్సా	377	68	186	8817	333	9404	24.9
బంగాళము	501	120	8	21464	2027	23614	47.1
అస్సాము	86	19	...	1304	90	1413	16.4
బర్మా	131	12	434	2347	179	2972	22.7
మదాసు	467	33	454	12826	1565	14878	31.9
మధ్యరాష్ట్రములు, బీరారు	155	36	17	3957	99	4109	26.5
పశ్చిమోత్తర పరగణా	24	1	...	239	17	257	10.7
కూర్గు	2	1	13	215	24	253	126.5
అజ్మీరు, మీర్వారు	6	7	2	547	98	654	109.0
హైదరాబాదు (బ్రిటీషువశము)	1	...	...	...	18	18	18.0
ఢిల్లీ	6	1	...	221	53	275	45.8
మొత్తము	2695	507	1220	79628	8709	90064	33.4

1930—31 సహకారసంఘముల తప్సీలు.

(సంస్థానములు)

సంస్థానములు	మొత్తము జనసంఖ్య (లక్షలలో)	కేంద్ర సంఘములు	సూపర్వైజింగు ఆరనైజింగు యూనియన్లు	వ్యవసాయ సంఘములు	వ్యవసాయేతర సంఘములు	మొత్తము సంఘములు	లక్షమంది జనసంఖ్యకు ఎన్ని సంఘములు
మైసూరు	66	16	...	1777	420	2213	33.5
బరోడా	24	6	1	861	179	1047	43.6
హైదరాబాదు	144	34	...	1782	341	2157	15.0
భోపాలు	7	22	7	1134	26	1189	169.9
గ్వాలియర్	35	...	...	4028	43	4071	116.3
ఇందూరు	13	5	...	458	43	506	38:9
కాశ్మీరము	36	15	...	2532	352	2899	80.5
తిరువాన్కూరు	51	1	28	1446	335	1810	35.5
కొచ్చిను	12	1	...	127	82	210	17.5
మొత్తము	388	100	36	14145	1821	16102	41.5
యావద్భారతము	3530	607	1256	93173	10530	106166	34.4

మద్రాసురాష్ట్ర సహకారాభివృద్ధి *

1931—32

వ్యవసాయ సంఘములు.	12563	క్రిందటి సం|| 12967
వీనిలో క్రయ విక్రయ సంఘములు	89	క్రిందటి సం|| 108
సాధారణపరపతిసంఘములు	12080	క్రిందటి సం|| 12439
ఇతరవిధములగు సంఘములు	394	
అన్ని సంఘములకు కలిసి సభ్యులు	675448	

ఈ సంఘములు తమసభ్యులకు ఇచ్చిన అప్పులు 97 లక్షల 43 వేలు.
క్రిందటి సం|| ఒకకోటి 63 లక్షలు 50 వేలు.

తప్సీలు

12080 పరపతిసంఘములలో		89 క్రయ విక్రయ సంఘములలో	
పని ప్రారంభింపనివి	81	అప్పులు, విక్రయం సంఘములు	50
పరిమితబాధ్యతిపద్ధతివి	64	వ్యాపార సమితులు	19
భూమి తనఖా బ్యాంకులు	38	వ్యవసాయాభివృద్ధి సంఘములు	3
ధాన్యము బ్యాంకులు	15	వస్తునిలయములు	3
విత్తుల సంఘములు	8	వివిధములు	14
వ్యవసాయ బ్యాంకులు	3		

ఈ సంఘములు కొనినసరకు ఖరీదు 198424 రూపాయలు
అమ్మిన సరకు ఖరీదు 1158012

ఈవ్యాపారములో చాలవరకు మధురజిల్లాలోని ఏలకుల సంఘములదే. ఇతరసంఘములు ధాన్యము, రాగి, కొర్ర, వేరుశనగ, ప్రత్తి, మిరపకాయ, బెల్లము, జొన్న, పొగాకు మొదలగు సరకు పట్టుబడి చేసినవి. కేవల ఉత్పత్తిసంఘములు లేవు

---

* Administration Reports of the working of Co-operative Societies, Govt. of Madras– 1931—33.

ఉత్పత్తివిక్రియ సంఘములు:—

పాలసరఫరా సంఘములు	18
కోడిగుడ్ల సంఘము	1
పారిశ్రామిక కృషిసంఘములు	3

(దీనిలో ఉప్పులైసెన్సుదారుల సంఘము చేరినది.)

పశువుల భీమాసంఘములు 3 క్రిందటిసంవత్సరం 5

అన్ని సంఘములు చెంగల్పట్టు జిల్లాలోనివే.

ఇతరవిధములగు సంఘములు 370 కి తఫ్సీలు:—

భూమి మరమ్మతు (ఆంధ్రదేశములో 1 కృష్ణాజిల్లా)	11	లేబర్ కంట్రాక్టు	2
		భూస్వాముల ..కాలు	12
		మధ్యవర్తి సమితి	1
కృషిపర్దర్శకములు (ఆంధ్రదేశములో లేవు)	10	రైతులు, కూలీలు	308
		వ్యవసాయాభివృద్ధి	14
భూమి రక్షమేషణ (ఆంధ్రదేశములో లేవు)	12		

వ్యవసాయేతర సంఘములు

	సంఘములు.	సభ్యులు.
	1512	263381
క్రిందటిసాలున	1585	264844
దీనిలో పరపతిసంఘములు	1107	

గవర్నమెంటుఉద్యోగులవి	224	ఫ్యాక్టరీ పనివారలవి	8
మునిసిపలు రైల్వే ఉన్నతోద్యోగులవి	73	పొదుపుసంఘములు(Thrift)	7
సాధారణోద్యోగులవి	43	ఇతరపట్టణసంఘము	752

క్రయవిక్రయములు, ఉత్పత్తి, ఉత్పత్తిక్రయముల సంఘములు	211
క్రిందటి సాలున	231
వస్తునిలయములు, వ్యాపారసమితులు	62
స్కూళ్లు కాలేజీల వస్తునిలయములు	80
నేతగాండ్ర సంఘములు	29
కొబ్బరితాడు పేనువారివి	8
చేపలుపట్టువారి సంఘములు	6
పాల సరఫరా సంఘములు	3
ఖద్దరు వస్తునిలయములు	6
వివిధములు	17

అన్ని సంఘములందలి సభ్యులు:- **21419.** మూలధనము రు. **281561**

ఆమలాపురములోని ఆంధ్రసహకారాయుర్వేద వస్తునిలయములో రు **1628** ల విలువగల మందు లుండెను.

కొనిన వస్తువుల విలువ రు **2384.**
అమ్మిన సరకువిలువ రు **3026.**
సాలున నష్టము రు **214**

సహకార జీవితభీమాసంఘము, మదరాసు

ఈ సాలున జారీచేయబడిన పాలసీలు **148**
వాని విలువ **170800** రూపాయిలు
వసూలుచేయబడిన ప్రీమియము రు **3368-9-0** లు.
1932 జూన్ 30 నాటి కీసంఘమున వ్యక్తి సభ్యులు. **184**
,, ,, సంఘసభ్యులు **28**
దీనికి చెల్లింపబడిన మూలధనము 33163 రూపాయలు.

ఇతరవిధ సహకార సంఘములు. 193

దీనిలో 1 గృహనిర్మాణసంఘములు 124	సభ్యులు	3765,
చెల్లింపబడిన మూలధనము.	రు. 1005756	
2 లేబర్ కంట్రాక్టు ఫారెస్టుకూప్ సంఘములు	30	
3 నివేశనస్థలముల కొనుగోలుసంఘములు	4	
4 ముద్రాక్షరశాలా సంఘములు	4	
5 చేపలుపట్టువారి సంఘములు	23	
6 బెనిఫిట్ ఫండ్ సంఘములు	3	
7 కంచు, ఇత్తడిపనివారివి	2	
8 వివిధములు	3	

నిమ్న జాతుల సంఘములు :

ముఖ్యముగా ఆది ద్రావిడులు, జాలరివారు, కల్లరు, వగైరాలకుఏర్పడినసంఘములు	3133
కొండజాతులవారి సంఘములు	94

ఉత్తర ఆర్కాటు 1 నీలగిరి 64 : సేలం 14 గంజాం, విశాఖపట్టణము, తూర్పుగోదావరి 15

సమష్టి సాగునివేశనస్థలముల కొనుగోలు సంఘములు	967
వీని సభ్యులసంఖ్య	49108
వీరు సంపాదించిన భూమి	యకరములు 44300
దీనిలో వదలివేయబడినవి	య 1337
నివేశనస్థలములు	13809
దీనిలో కట్టబడిన యిండ్లు	9303
ఇయ్యబడిన అప్పులు	రు 150920

మద్రాసు సహకార రాష్ట్రీయ యూనియనునుగూర్చియు 13 జిల్లా సహకారసమ్మేళనములు, 6 పాఠశాలలు, రాష్ట్రీయబ్యాంకు,32 కేంద్రబ్యాంకులు, 38 భూమితనఖా బ్యాంకులను గూర్చియు వేరుగ వ్రాయవలసిన పనిలేదు.

(1930—31 ఆఖరుకు)

జిల్లా	జిల్లాలలో మొత్తము గ్రామములు (1921)	వ్యవసాయ సంఘములు	ఎన్ని గ్రామములకు ఉపయోగము	వ్యవసాయేతర సంఘములు	ఎన్ని గ్రామములకు ఉపయోగము	వ్యవసాయసంబంధపు ఉత్పత్తి, కొనుగోలు, అమ్మకముల సంఘములు	వ్యవసాయేతర ఉత్పత్తి కొనుగోలు, అమ్మకము సంఘములు. ♦
అనంతపురము	850	474	682	30	115	5	6
బళ్లారి	921	308	391	45	23	7	8
చిత్తూరు	1996	261	524	27	28	1	3
కడప	894	250	421	55	86	3	2
గంజాము	4074	629	866	52	46	1	12
,, ఏజన్సీ §	2056	3	...	...	...	3	...
తూర్పుగోదావరి	829	641	738	69	45	2	13
,, ఏజన్సీ §	1102	11	73	1	2	...	...
పశ్చిమగోదావరి *	757	394	441	33	25	...	8
గుంటూరు	944	617	508	60	49	...	5
కృష్ణా *	1065	491	628	66	40	...	9
కర్నూలు	781	309	340	53	41	2	7
నెల్లూరు	1624	428	610	42	20	1	6
విశాఖపట్టణము	2599	409	741	67	56	2	8
,, ఏజన్సీ §	10071	15	16	3	1	10	2
మద్రాసురాష్ట్రము	53025	12967	21688	15042	23262	106	226

* పశ్చిమ గోదావరి కృష్ణాజిల్లాలు 1921 లో కలిసియుండి 1736 గ్రామములు కలిగియుండెను. § ఇవి 1911 లెక్కప్రకారము.

♦ దీనిలో నేతగాండ్రసంఘములు చేరినవి:

ఆంధ్రరాష్ట్రము.

ఆంధ్రరాష్ట్రము జిల్లాలు	విస్తీర్ణము చ॥ మైళ్లు	జనసంఖ్య	(1930–31) వ్యవసాయోత్పత్తి	జనసంఖ్యలో హరిజనులు ఏజన్సీలసహా
గంజాంజిల్లా	4798	18355562	1881000	76456
విశాఖపట్టణం	4568	2231874	1915000	212763
తూర్పుగోదావరి	2545	1470863	4677000	373111
పశ్చిమగోదావరి	2348	1046382	3853000	246786
కృష్ణాజిల్లా	3559	1086932	3501000	199740
గుంటూరుజిల్లా	5735	1809574	6184000	160368
నెల్లూరుజిల్లా	7973	1385553	3033000	252132
కడప	5918	817929	1631000	110436
అనంతపురము	6722	955917	1550000	137926
చిత్తూరు	5611	1269157	1229000	220714
బళ్లారి	5713	862370	2086000	90304
కర్నూలు	7580	914890	1989000	111142
ఏజన్సీ ప్రదేశములు	12000	100000	...	...
బంగనపల్లి	...	...	...	6175
ఆంధ్రరాష్ట్ర మొత్తము.	75070	15787003	33529000	2198012

	ఆంధ్రరాష్ట్రభాగము.	మద్రాసురాష్ట్రము. * (ఆంధ్రో త్కళ, తమిళ, కేరళ,)	
విస్తీరము చ॥ మై	75070	142250	
జనసంఖ్య, మద్రాసు ఆంధ్రులు కలిపి	16685991	46748644	(భారతదేశము :
హరిజనులు	2198012	7268157	నిమ్నజాతులు 51653917)

* Memoranda of Andhra Maha Sabha.

	ఆంధ్రరాష్ట్రభాగము	మదాసురాష్ట్రము
భూమిశిస్తు	33529000	76123000
మొత్తము రివిన్యూ ఆదాయము	రు 107093000	రు 184724800

ఇట్లు ఆంధ్రరాష్ట్రము స్కాట్లాండు, ఐర్లాండు, బల్గేరియా, గ్రీసు దేశములకన్న రెట్టింపు విస్తీర్ణము కలిగి యున్నది. బెల్జియం, హాలెండు. డెన్మార్కులకన్న నాలుగురెట్లు పెద్దది. టర్కీకన్న కొంచెము పెద్దది. ఇటలీకన్న కొంచెము చిన్నది. మదరాసురాజధాని ఇటలీతో సరిసమానముగా నుండును. ఈ దేశములస్థితిగతులు పోల్చిచూడుడు.

ఆంధ్రదేశ పెద్దజమీాందారీలు *

పేరు	1931—32 ఎస్టేటు రివిన్యూ (రాబడి)	1931—32 లో గవర్నమెంటు పేష్కషు
పర్లాకిమిడి	498400	79787
విజయనగరం	2016269	494816
బొబ్బిలి	621313	83453
జయపురం	1202018	15988
పిఠాపురము	597930	262782
వెంకటగిరి	1168353	368734
కాళహస్తి	582550	172982
మదాసురాష్ట్రములోని మొత్తముజమిందారీలు	22312598	4991947

భారతదేశములో 8 లక్షల జమీాందారులు కలరు. రమారమి 620 సంస్థానములు కలవు ఈ జమీాందారులు భోగవిలాసములందు ఎలెక్షనులందు తమసొమ్మును వ్యర్థపరుపక దేశక్షేమముకొరకు వినియోగింప దలచినచొ పెక్కు విశ్వవిద్యాలయములు వైద్యాలయములు పరిశ్రమాలయములు స్థాపించి నడుపుట కెంతేని వీలుకలదు *

* Madras Land Revenue settlement Report 1931—32.

ఖద్దరు పరిశ్రమ.

ప్రత్తిరాటముపైన ప్రత్తివిడదీసి దూదితయారుచేయుటలో అర్ధమణుగుప్రత్తి ఒకవీసెడు దూదియగును. అర్ధమణుగు ప్రత్తిలో 3 వీసెలు గింజ లుండును. ఈ గింజలు కూలిక్రింద పుచ్చుకొని దూది పట్టియిచ్చెదరు. అర్ధమణుగు ప్రత్తిఖరీదు రు 0-9-0 లు. ఒకవీసెడు దూది రు 0-10-0 లు. అర్ధమణుగు ప్రత్తిని పట్టిదూదిగా చేయుటకు ఒకమనిషికి 5 గంట లగును, ఒక వీసెడు దూదిని ఏకులుగా చేయుటకు ఒకమనిషికి 5 గంట లగును. కూలి రు 0-5-0లు. ఒక వీసెడు ఏకులు 15 వ నెంబరునూలు 38000 గజములగును. 20 వ నెంబరు నూలు 50,000 గజములగును. ఈ వీసెడు తూనికగల 38000 గజముల నూలు వడకుటకు ఒకమనిషికి రోజుకు నాలుగంటలచొప్పున ఒక నెలయగును. కూలి రు 1-4-0. ఈ వీసెడునూలు 45 అంగుళముల వెడల్పుగల 9 గజముల గుడ్డ యగును. ఒక నేతగాడు రోజుకు 3 గజములు నేయును. వీసెనూలు 9 గజములు నేయుటకు3 రోజులుపట్టును. నేతకూలి గజము 1 కి 0-2-0 చొప్పున రు 1-2-0లు. ఎస్టాబ్లిష్మెంటు ఖర్చులు గజము 1 కిరు 0-1-0 చొ॥ 0-9-0. ఇట్లు ఒకవీసెడుతూనికగల 9 గజముల గుడ్డ ఖరీదు రు 3-14-0 లు. అనగా 15 వ నెంబరు 14 పుంజములగుడ్డ 45 అంగుళముల వెడల్పుగలదిగజము 1 కి రు 0-7-0 లుఅగుచున్నది. హెచ్చుగుడ్డ తయారుచేసినకొలదియు ధరతగ్గును. ఇప్పుడు సాదాఖద్దరు గజము 1 కి 0-5-6 చొప్పున గిట్టుచున్నది. పంజాబులో స్త్రీల పరిశ్రమవలన గజము 1 కి రు 0-4-0 కే వచ్చుచున్నది.

300 మంది ప్రజలుగల గ్రామమునకు సరిపోవు ఖద్దరు ఉత్పత్తి.

ఒకమనుష్యునికి దామాషాగా సాలుకు 12 గజములబట్ట కావలయునని యెంచవచ్చును. ఇది $3\frac{1}{3}$ వీసెలు (10 పౌనులు) తూనికయుండును. అందువలన 300 మందిగల గ్రామమునకు 1000 వీసెల బట్ట కావలెను. దీనికి 1000 వీసెలదూది యుండవలెను. అర్ధమణుగు ప్రత్తి ఒకవీసెడు దూదియగును. ఒక ఎకరమునకు $66\frac{2}{3}$ వీసెల ప్రత్తిపండును. అందువలన

గ్రామమునకు కావలసిన బట్టకొరకగు ప్రత్తిని పండించుటకు 80 ఎకరములు భూమి యుంచవలెను.

	రు.
ఇది పండించుటకు ఖర్చు	300—0—0
భూమిపైన రివిన్యూ	60—0—0
ప్రత్తి రాటముపైన ఒకమనిషి రోజుకు $3\frac{1}{3}$ వీసెల చొప్పున సాలుకు 1000 వీసెల మీాద వేయగలడు. వీసెకు రు 0-6-0 చొప్పున.	375—0—0
గంటకు 260 గజముల దారముచొప్పున రోజుకు నాలుగుగంటలు పనిచేయువాడు సాలుకు $16\frac{2}{3}$ వీసెల దూదిని 10-15 నెంబరు నూలుగా వడుకగలడు. అందువలన 1000 వీసెలు వడుకుటకు 60 రాటములు కావలెను. వీసె 1 కి రు 1-6-0 చొప్పున 1000 వీసెలకు	1125—0—0
ఒక నేతగాడు అతని కుటుంబము కలిసి సాలుకు 250 వీసెలు నూలును 27 అంగుళముల వెడల్పుగల బట్టగా నేయగలడు. 1000 వీసెలు నూలు నేయుటకు నలుగురు నేతగాండ్రు కుటుంబములు నుండవలెను. ఇందుకు వీసెకు రు 1-8-0 చొ॥ 1000 వీసెలకు	1500—0—0
గ్రామమునకు కావలసిన యావత్తు బట్ట ఉత్పత్తిజేయుటకు	3360—0—0

ఈ విలువయెల్ల దినుసులలో చెల్లింపబడి గ్రామస్థులకే చెందును గనుక నష్ట ముండదు.

ఒక కుటుంబమునకు 5 గు రుందురని ఎంచినచో కుటుంబమునకు కావలసిన బట్ట 60 గజములు రోజుకు 2 గంటలు పనిచేసినచో ఆ కుటుంబమువారే చేసికొనగలుగుదురు.

---

* Article by Lakshmidas Purushotham, Young India 6th Oct. 1921.

ఒకవీసెడు తూనికగలగుడ్డ తయారుచేయుటకు ఖర్చు. *

మిల్లుబట్ట ఉత్పత్తికి	పైసలు	ఖద్దరుత్పత్తికి	రు. అ. పై.
బొగ్గు	30.27	ఏకులుచేయువానికి	0—3—0
స్టోర్సు	43.38	నూలు వడకువానికి	0—9—0
కూలి	119.07	నేతగానికి	1—6—6
పైతనిఖీ	10.23	పరికరములలో తరుగు	0—1—6
అగ్నిభీమా	5.01		
		మొత్తం	2—4—0
మునిసిపలుపన్ను, ఇతరపన్నులు	4.71		
వడ్డి	16.98	మొత్తము తేడా	0—15—0
బట్టపైన కమీషను	13.80		
ఏజంటు కమీషను	2.49	గజము 1 కి ,,	0—2—0
ఆదాయపుపన్ను	5.82		
జెరసి	251.76		

అనగా ఇది రు 1—5—0 లు

ఒకరూపాయ ఖద్దరు విలువలో ఎవరెవరికెంతెంత మొత్తము చెందుచున్నది?

	రు అ. పై
ప్రత్తి పండించువానికి	0—3—9
గింజలుతీసి దూది చేయువానికి	0—0—6
ఏకులు చేయువానికి	0—1—9
నూలు తీయువానికి	0—3—9
నేతగానికి	0—4—9

* 1926 సం|| అక్టోబరు 21—28 తేదీలలో మహాత్మాగాంధిగారు 'యంగ్ ఇండియా'లో వేసిన పౌనుల లెక్కను వీసెల లెక్క.

చాకలివానికి	0—0—6
వర్తకునికి	0—1—0
వెరసి	1—0—0

ఖద్దరుబట్ట కొనినచో దానిలోని ప్రతిపైసయు దరిద్రుడగు భారతీయునికి జీవనాధార మగుచున్నది. ఒకరూపాయి మిల్లుగుడ్డ కొనినచో దానిలో పనిచేయువారికి చెందు స్వల్పపు కూలితప్ప తక్కినదంతయు మిల్లు యజమానునికి చెందును. ఒకరూపాయి విదేశిగుడ్డ కొనినచో మన దేశములోని మారుబేరపువర్తకునిలాభముతప్ప తక్కిన దంతయు పరదేశీయులకే పోవును.

విదేశీబట్టలు - స్వదేశీ మిల్లుబట్టలు - ఖద్దరు.

రకము	గుడ్డవెడల్పు అంగుళములు	పొడుగు గజములు	తూనిక తులములు	ఖరీదు రు. అ. పై.
1 నె 9000 రు సీమగ్లాస్కోమల్లు	53	20	80	9-12-0
2 కాలికోమిల్లు స్వదేశీ గ్లాస్కో	50	20	*	7-12-0
3 నె 1702 సీమమల్లు	48	20	104	7- 7-0
4 అదేమాదిరి స్వదేశీ అంబికా మిల్సు మల్లు	45	20	*	5- 8-0
5 రామబాణము (జపాను)	$44\frac{1}{2}$	$46\frac{1}{2}$	384	11- 0-0
6 అదేమాదిరి స్వదేశీ అర్జున్ బాణము	44	$46\frac{1}{2}$	*	9- 0-0
7 సింగిల్ పులి కోరామల్లు (సీమ)	45	22	100	5- 2-0
8 నె 9000 రు ఇంగ్లీషు కేంబ్రేకు	40	13	80	4- 0-0
9 స్వదేశీ అరుణా లాంగ్ క్లాత్	31	20	*	3-14-0
10 సాదాఖద్దరు నె 15.	45	20	240	8-12-0
11 సన్నఖద్దరు	48	20	120	15- 0-0

* స్వదేశీ మిల్లుబట్టలు అదేరకము విదేశీదానికన్న కొంచెము ఎక్కువ తూనిక యుండును.

ఇంగ్లీషు — తెనుగు

వ్యవహారకోశము.

(పారిభాషిక నిఘంటువు)

సాధారణ నిఘంటువులందు కనబడని ఇంగ్లీషు పారిభాషికపదములు, సాంకేతికసమాసములు, వానికి తెనుగున వాడుకలోనున్న పర్యాయపదములు, విపులార్థములు నిందు కలవు. రాజకీయములందు ఆర్థిక న్యాయశాస్త్ర వ్యవహారములందు, వాణిజ్యవ్యాపారము లందు, బ్యాంకులందు, సహకార సంస్థలందు, వార్తాపత్రికలందు, సంభాషణలందు అనుదినము వినవచ్చుపదముల కెల్ల పర్యాయపదములు, అర్థములు, అనేక సంస్కృతాంధ్ర హిందీ మహారాష్ట్ర గ్రంథముల సాహాయ్యమున సంపాదింపబడినవి. కఠినములగు కొన్ని బ్యాంకింగు వ్యాపారపదములకు విపులములగు వ్యాఖ్యానములు కలవు.

భూగోళ ఖగోళ శారీర తర్క వేదాంత గణిత శాస్త్రాది సాంకేతిక పదములు చేర్చబడినవి.

విజ్ఞానచంద్రికాగ్రంథమాలలోని పదార్థవిజ్ఞాన రసాయన భౌతిక జీవశాస్త్రాదిగ్రంథములం దుపయోగింపబడిన పారిభాషికపదముల పట్టికలు, మండలివారి అనుమతితో దీని కనుబంధముగా ముద్రింపబడుచున్నవి.

రమారమి 400 పుటలు. వెల తపాలాచార్జీగాక రు 1-8-0లు.

ముందుగా నాల్గణాల తపాలచీట్లంపి పేర్లు రిజిస్టరు చేయించుకొనువారికి వెల రు 1—0—0.

1. దక్షిణాఫ్రికా (దేశచరిత్ర).

432 పుటలు అనేకచిత్రపటములు, (కాలికో) వెల 2-0-0

2. అధినివేశస్వరాజ్యము (డొమినియన్ స్టేటస్).

250 పుటలు. దేశస్థితిగతుల జాబితాలు 86. వెలసాదా 0-8-0 మేలు 0-12-0.

3. ఆంగ్లరాజ్యాంగము. 30 పుటలు. వెల ఒక అణా.

వలయువారు:— దిగవల్లి వేంకటశివరావు, బి. ఏ., బి. యల్.,
బెజవాడ. అనివార్యవలెను.

భారతదేశ స్థితిగతులు

లోకస్థితి గణనము

(STATISTICS)

ప్రబోధము

మనదేశ దుస్థితిని, ఇతర దేశముల యౌన్నత్యముతో పోల్చి చూచినగాని స్వరాజ్యావశ్యకత స్పష్టపడనేరదు. ప్రజాసేవకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రచారకులకు, ఉపన్యాసకులకు, విద్యార్థులకు, అధ్యాపకులకు, నత్యంతోపయోగములగు ప్రపంచస్థితిగతుల లెక్కలు తెనుగునలేని కొఱతను సోదరుడు శివరావుగారు తీర్చినారు. చదువుకొన్న వారందరు, ఎల్లప్పుడును చేతనుంచుకొనవలసిన గ్రంథ మిది. ఇందలి విషయములను ప్రజలలో బాగుగా వ్యాపింపజేయుట దేశభక్తుల పరమధర్మము.

—బాపినీడు.

దిగవల్లి వేంకటశివరావు,

బెజవాడ.

సర్వస్వామ్య సంకలితము] 1933. [వెల 2 అణాలు.

విషయానుక్రమణిక.

	పుటలు.
I అర్థసంపద, జనులస్థితిగతులు. వివిధదేశముల విస్తీర్ణము, జనసంఖ్య, జనుల దామాషా ఆదాయము, జాతీయసంపద; విద్యాజ్ఞానము; జనన మరణములు, ఆయుర్దాయము; ఆర్థికజీవనము, వృత్తులు.	1-12
II వ్యవసాయము, రైతుల స్థితిగతులు. భూసారము, పంటలు, రైతుల పొలములు, పశు సంపద, ప్రపంచఉత్పత్తులు; రైతుల ఋణభారము; మన సాగుభూమి, పంటభూమి.	12-22
III వాణిజ్యపరిశ్రమలు. మన ఎగుమతి దిగుమతులు, వ్యాపారము; కెనడా వాణిజ్యము; మన విదేశవస్త్రవ్యాపారము; ధన ప్రవాహము; విదేశీయుల పెట్టుబళ్లు; రైలుదారి, రోడ్లు.	23-40
IV ప్రభుత్వాదాయవ్యయవిధానములు. భారతదేశ, అమెరికా, సోవియటు, రష్యా, ఐరిషు ఫ్రీస్టేటు ప్రభుత్వముల ఆదాయవ్యయములు; పన్నులు; పన్నుల భారము.	40-49
V సహకారోద్యమము. వివిధదేశముల సహకారోద్యమము; భారతదేశ సహకారోద్యమము; మద్రాసురాష్ట్ర సహకారాభివృద్ధి.	49-63
VI ఆంధ్రరాష్ట్రము. జిల్లాల విస్తీర్ణము, జనసంఖ్య, రివిన్యూ; హరిజనులు; పెద్దజమీందారీలు.	62-46
VII ఖద్దరు పరిశ్రమ. ఖద్దరు ఉత్పత్తి; విదేశవస్త్రములు, మిల్లు బట్టలు, ఖద్దరు.	64-67

విజ్ఞాపన.

ఆర్యా,

కీర్తిశేషులగు శ్రీయుత కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణ రావు పంతులు ఎం. ఏ. గారి యాజమాన్యమున స్థాపింపబడిన విజ్ఞానచంద్రికామండలి ఆంధ్రమహాజనులకెట్లు సేవచేసినది, తమరెఱుగుదురు.

లక్ష్మణరావుగారు దివంగతులైనతరువాత ఆర్థికదుస్థితి వలన చాలకష్టముపై నెనిమిదిగ్రంథములు మాత్రమే ప్రకటించితిమి. గ్రంథకర్తలు పుస్తకములను వ్రాయుటకొఱకు గావలసిన గ్రంథసాధనములు గాని వారి శ్రమకుతగిన పారితోషికముగాని ఒసగలేకున్నాము సరి కదా, వారు కష్టపడి వ్రాసియిచ్చిన గ్రంథములనైన ప్రకటించుటకు ధనము లేకున్నది. మండలిని పునర్నిర్మాణముచేసి చొకగా గ్రంథములు ప్రకటించుటకు ప్రయత్నించుచున్నాము. ఆంధ్రదేశ శ్రీమంతులు, స్త్రీ పురుషులు గ్రంథకర్తలు మాకిందులో తోడ్పడినగాని మేమిది చేయజాలము. ధనవంతులు మండలికి ధనసహాయముచేసియు, గ్రంథకర్తలు కొంతకాలము వరకైన ఉచితముగా గ్రంథములు రచియించి యొసగియు, భాషాభిమానులగు స్త్రీ పురుషులు మండలిలో చందాదారులై గ్రంథములను గొనియు, మాయుద్యమమునకు తోడ్పడి కీర్తిశేషులగు లక్ష్మణరావుగారి స్మారక చిహ్నమగు నీమండలిని చిరస్థాయిగా చేయుదురని ప్రార్థించుచున్నాము.

ఇప్పుడు విజ్ఞానచంద్రికాగ్రంథమాలయందు రెండుక్రొత్త గ్రంథములను ప్రకటించినాము.

వీనిలో మొదటిది మా గ్రంథమాలలో 38 వ కుసుమము.

తురుష్క ప్రజాస్వామికము

సుప్రసిద్ధ దేశనాయకులును గ్రంథకర్తలునగు శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు గారు దీనిని రచియించినారు.

మొన్న మొన్నటిదాక అన్ని విషయములలోను వెను కబడి, పారతంత్ర్యకష్టము ననుభవించి, ముస్తాఫా కెమాల్ పాషాయొక్క నాయకత్వమున స్వతంత్రముకొరకు పోరాడి ఐరోపాలోని గొప్ప దేశములతో సమానగౌరవము సంపా దించిన అభినవతురుష్క ప్రజాస్వామికచరిత్ర, రాజకీయ సాంఘిక ఆర్థిక ప్రజాజీవనమునం దవలంబింపబడిన నవీనపద్ధ తులు, స్వతంత్ర తురుష్కము పొందుచున్న సర్వతోముఖ మైన సత్వరాభివృద్ధి, తెలుపు చరిత్రగ్రంథము. ఐరోపా మహా సంగ్రామచరిత్ర, రహస్యపు టొడంబడికలు, విల్సన్ పదునాలుగు సూత్రములు, వర్సేల్సుసంధి, అంతర్జాతీయ సమితి, మాండేటులు, జర్మనీ చెల్లించవలసిన నష్టపరిహా రము, యుద్ధరుణముల సమస్య, హిందూదేశపు ఖిలాఫ తుద్యమము, ఈజిప్టు పర్షియా అరబు దేశములలోని జాతీయో ద్యమములు, ఆశియాఖండ పునరుత్తేజము, మొదలగు నవీన ప్రపంచచరిత్ర విషయము లెన్నియో నిందు వ్రాయబడినవి. ఇది యేగ్రంథమునకును భాషాంతరీకరణముగాదు. స్వతంత్ర ముగ వ్రాయబడిన గ్రంథము. స్త్రీ స్వాతంత్ర్యోద్యమము నుగూర్చి యొక ప్రత్యేక యధ్యాయము గలదు.

ప్రఖ్యాతప్రతిభాశాలురగు శ్రీకట్టమంచి రామలింగారెడ్డి గారు దీనికి అమూల్యమగు నొక పీఠికనువ్రాయుచు దీని ప్రాశస్త్యమును వర్ణించియున్నారు. అందువలన దీనినిగూర్చి వేరుగా వ్రాయవలసిన పనిలేదు. ఆర్టుకాగితములపైన అనేక చిత్రపటములుకలవు.

క్రౌను 16 పుటలు 350

వెల: కాలికోబైండు రు 1—8—0 ఇతరులకు 1—12—0
సాదాబైండు 1—0—0.

రెండవగ్రంథము 40 కుసుమము.

అధినివేశ స్వరాజ్యము.

DOMINION STATUS.

గ్రంథకర్తలు

దిగవల్లి వేంకటశివరావు బి. ఏ., బి. యల్.

చెలంకురువల్లి వేంకటప్పయ్య ఎం. ఏ., బి. యల్. గార్లు.

బ్రిటీషు సామ్రాజ్యములో ఇంగ్లాండుతోపాటు సరి సమాన గౌరవము స్వాతంత్ర్యము ప్రజాప్రభుత్వముగల రాజ్యములగు కెనడా, ఆస్ట్రేలియా, ఐరిషు ఫ్రీస్టేటు మొదలగు అధినివేశముల రాజ్యాంగచరిత్ర, వాని రాజ్యాం

గ స్వరూపస్వభావములు, "అధినివేశ స్వరాజ్యము" వలన నివి పొందుచున్న ప్రయోజనములు, ఫెడరలు రాజ్యాంగపద్ధతి, ఆంగ్లరాజ్యాంగమును గూర్చిన రాజ్యాంగ శాస్త్రగ్రంథము.

ఇట్టి విషయములెల్ల క్రోడీకరింపబడిన గ్రంథమాంగ్ల మునకూడా లేదని చెప్పవచ్చును. భారతదేశ రాజ్యాంగ సంస్కరణలయొక్క మంచిచెడ్డలను గ్రహింపవలెనన్నచో నిది చదివితీరవలెను. వివిధదేశ స్థితిగతులు తెలుపు అంకెలజాబితాలు(Statistics)36 గలవు. 250 పుటలు. వెల రు 0-8-0 మాత్రమే. చందాదారులకు మేలుప్రతి; ఇతరులకు సాదాప్రతి. ఇతరులకు గ్లేజుప్రతి రు 0-12-0 లు.

మామండలి చందాదారులగు తమకు

మామండలిలో చందాదారులగుదురని తమకు ఈ రెండు గ్రంథము లను ఒకే వీ. పీ. గా పంపుచున్నాము. దయతో స్వీకరింపగోరెదము.

చందాదారులు కానివారు పుస్తకములకొరకు మాకు గాని గ్రంథకర్తలకుగాని బెజవాడకు వ్రాసుకొనవలయును.

చిత్తగించవలెను,

బెజవాడ,
2—8—33.

కార్యదర్శి,
విజ్ఞానచంద్రికా మండలి.

వాణీ ప్రెస్, బెజవాడ.

ఆంధ్రపత్రిక సంపాదకీయ వ్యాసము.

అధినివేశ స్వరాజ్యమును గూర్చిన యభిప్రాయము.

"...గ్రంథకర్తలు వివిధ అధినివేశరాజ్యముల స్వభావమును చక్కగ వివరించిరి. స్వరాజ్యసిద్ధివలన ఈ రాజ్యములకు గలిగిన మేళ్ళను వీరు వివరించిరి. భారతదేశమునకు స్వరాజ్య మొసగుటకు గాను దెలుపబడు ఆక్షేపణ లెవ్వియు నిలువజాలవని గ్రంథకర్తలు కెనడా మున్నగు రాజ్యముల చరిత్రనుండి ఉదాహరించిరి. ... కడపటి అధినివేశమగు ఐరిషు ఫ్రీస్టేటు విధానమునుగూడ వీరు వివరించిరి....గ్రంథకర్తలు వివిధ రాజ్యము లెటుల యభివృద్ధిగాంచెనో చక్కగ వివరించి హిందూదేశము గూడ స్వరాజ్యసిద్ధికి పిమ్మట నభివృద్ధిజెందుట కెట్టి యవకాశములు గలవో తేటపరచిరి. స్వరాజ్యము సిద్ధింపకముందు అధినివేశరాజ్యములు నికృష్టదశ యందే నిలిచియుండెను. వీని చరిత్రను భారతీయు లీసమయమున బఠించి నిజస్థితిని గ్రహించుట యుక్తమగును. మాయెదుట నున్న అధినివేశస్వరాజ్యము అను గ్రంథమునందు ప్రజలలో నీ విషయము కరతలామలకము గావింపబడెను. ఆంగ్లభాషరాని ఆంధ్రుల కీగ్రంథము మిగుల నుపయుక్తముగ నుండగలదు."

ఆంధ్రపత్రిక 2—9—33 శనివారము.

—:O:—

1 దక్షిణాఫ్రికా.

విజ్ఞానచంద్రికా గ్రంథమాల 36 వ గ్రంథము.

ఇది దక్షిణాఫ్రికాదేశ చరిత్ర. వలస కేగిన భారతీయుల చరిత్ర. గాంధిమహాత్ముడు ప్రయోగించి విజయముగాంచిన సత్యాగ్రహ చరిత్ర. 432 పుటలు. అనేకచిత్రపటములు. కాలికో బైండు. మోడరన్ రివ్యూపత్రిక ప్రశంసించినది. వెల: రెండురూపాయలు.

2 ఆంగ్ల రాజ్యాంగము.

ప్రపంచములో నుత్కృష్ట ప్రజా ప్రభుత్వమని, రాజ్యాంగమని పేరుపొందిన ఇంగ్లాండుదేశముయొక్క రాజ్యాంగ స్వరూపస్వభావములను దెలుపు చిన్న గ్రంథము. 80 పుటలు. వెల ఒక అణా.

వలయువారు:—

'దిగవల్లి వేంకట శివరావు,

బెజవాడ' అని వ్రాయుడు.

విజ్ఞానచంద్రికా గ్రంథమాల : ౪౦

అధినివేశ స్వరాజ్యము.

(DOMINION STATUS.)

గ్రంథకర్తలు:

దిగవల్లి వేంకటశివరావు, చెరుకుపల్లి వేంకటప్పయ్య.

బ్రిటీషు సామ్రాజ్యమున ఇంగ్లాండుతోపాటు సమానగౌరవముగల సరిసమాన భాగస్వాములై, పరిపూర్ణబాధ్యతాయుత ప్రజాప్రాతినిధ్య స్వపరిపాలనము, స్వాతంత్ర్యము, ప్రజాప్రభుత్వముగల అధినివేశముల రాజ్యాంగపరిణామచరిత్ర. భారతదేశ రాజ్యాంగ సంస్కరణల మంచిచెడ్డలెట్టుగోరువారెల్లరు చదువుట యావశ్యకము. 'డొమినియన్ స్టేటస్' అనగానేమి? అధినివేశస్వరాజ్యము యొక్క స్వరూపస్వభావము లెట్టివి? అట్టి స్వరాజ్యము ననుభవించుచున్న కెనడా, దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా ఐరిష్‌ఫ్రీస్టేటు రాజ్యములకా స్వాతంత్ర్యమెట్లు లభించినది? బ్రిటీషు సామ్రాజ్యము ఇంగ్లాండు అధినివేశములు కలిసినభాగస్వామ్యమెట్లయినది? స్వరాజ్యము పొందునాటికి అధినివేశములకు స్వరాజ్యార్హతయుండెనా? స్వరాజ్యమువలన నవి పొందుచున్న రాజకీయార్థిక సాంఘికప్రయోజనము లెట్టివి? ఫెడరల్ లేక సంయుక్త రాజ్యాంగమన నేమి? సమప్రమాణ నియోజనపద్ధతి (ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్) ప్రజాప్రభుత్వమున కెట్లు తోడ్పడును? అను విషయములెల్ల బాగుగా చర్చింపబడినవి. వివిధదేశముల యొక్కయు అధినివేశముల యొక్కయు స్థితిగతులు సాదృశ్యవైదృశ్యములను తెలుపు లోకస్థితిగణనము (Statistics) అంకెల పట్టికలు 36 కలవు. 250 పుటలు. ఈ తరుణమున ప్రతి రాజకీయ విద్యార్థి రాజకీయ వేత్త ప్రతి ఆంధ్రుడు చదువవలసిన పుస్తకము.

వెల సాదా ప్రతి 0— 8—0

మేలు ప్రతి 0—12—0

వలయువారు :—

దిగవల్లి వేంకటశివరావు, బెజవాడ

అని వ్రాయవలయును.

Printed at the Andhra Grandhalaya Press, Bezwada—1933.

భారతదేశమున బ్రిటిష్ రాజ్యతంత్రము

16+320 పుటలు : వెల రూ 1-4-0

దిగవల్లి వేంకటశివరావు, బెజవాడ.

"శివరావుగారు న్యాయవాదవృత్తిలో వుండికూడా అవకాశం చేసుకుంటూ దేశానికి వుపకరించేగ్రంథాలు చాలావ్రాశారు. వీరు మనదేశంలో Publicists లో ప్రముఖులు. విషయములను బాగా చర్చించి నిష్పాక్షిక సమాధానం చెప్పగలశక్తి వీరికి బాగావుంది. వట్టిమాటలు కాక, చెప్పిన ప్రతి సందర్భాన్ని ప్రమాణాలతో అంకెల పట్టికలతో సమర్థిస్తారు.

బ్రిటిషువారి రాజ్యతంత్రము ఏవిధంగా మనదేశంలో పరిణమించిందో, అభివృద్ధి నిజంగా అభివృద్ధి అవునో కాదో, నూతనయిండియా రాజ్యాంగచట్టము ఎటువంటిదో చాలా బాగా వివరించారు. కాంగ్రెసు ప్రభుత్వోదయము మొదలుకొని రాష్ట్రీయ స్వపరిపాలనమువరకు తొమ్మిది పరిచ్ఛేదాలలో 250 పుటలగ్రంథం వ్రాసి శివరావుగారు తరువాత ఐదు అనుబంధాలు, లెక్కలసూచికలు మరి 70 పేజీలలో ఇచ్చారు. బ్రిటిషు విద్యావిధానము, వైజ్ఞానిక పారతంత్ర్యము మొదలయిన అమూల్యవిషయాలు వ్రాసినారు.

గ్రంథం సుబోధంగా వుంది. ప్రచారకులకు, గ్రామోద్ధరణోద్యమ సేవకులకు జనసామాన్యానికి ఈపుస్తకం చాలా వుపకరిస్తుంది, ప్రతిగ్రంథాలయంలో వుండదగిన ఈపుస్తకము ప్రజలలో రాజనీతి వివేకం కలిగిస్తుందని నిస్సంశయముగా చెప్పగలము. అనేక అపూర్వగ్రంథములు, రిపోర్టులు రికార్డులు పరిశీలనచేసి ఈగ్రంథము వ్రాసినారు. స్వార్థత్యాగి, గౌతమీ సత్యాగ్రహ ఆశ్రమస్థాపకుడు, దేశసేవా పరతంత్రుడు, కైలాసవాసి అయిన బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారికి ఈకృతి అంకితం చేయడం చాలా సమీచీనం." —ప్రతిభ; ఏప్రిల్ 1938.

వలయువారు :

దిగవల్లి వేంకట శివరావు, బి. ఏ. బి. యల్, బెజవాడ.